కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహనాసదస్సు

నవతెలంగాణ -పెద్దవూర

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం లోని పెద్దగూడెంజెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు పెద్దవూర ఆరోగ్య కేంద్రం సిబ్బంది అవగాహన కల్పించారు. వారితో కుష్టు వ్యాధి గురించి వివరించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ స్లీవమ్మ మాట్లాడుతూ నా కుటుంబంలో లేదా పొరుగు వారిలో లేదా ఈ సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పి శరణ్య,ఆశా కార్యకర్తలు ధనమ్మ,విమల,వెంకటమ్మ,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మారం రవీందర్,అశోక్, రామాంజి రెడ్డి, గౌసొద్దీన్, సుదర్శన్, దేవేందర్, కరుణ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌జేడీ మోతి

నవతెలంగాణ- చిట్యాలటౌన్



మండలంలో ఏపూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆర్‌జేడీ మోతి, డిడబ్ల్యు ఓ కృష్ణవేణి, సీడీపీఓ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా వారు తక్కువ బరువు ఉన్న పిల్లల పైన అవగాహన కల్పించారు పిల్లలకు పౌష్టిక ఆహారం బాలామృతాన్ని తినిపించాలని, గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పారిజాత, అంగన్వాడీ టీచర్లు డి ధనలక్ష్మి, కె అంశమ్మ తదితరులు పాల్గొన్నారు.



మట్టిని తవ్వేస్తున్నారు...

- వెంచర్లకు తరలిస్తున్న ఎర్రమట్టి
- యథేచ్ఛగా అక్రమ మట్టి దందా
- ప్రభుత్వ అదాయానికి గండి

మండలం లోని పలు గ్రామీణ ప్రాంతాల్లో మట్టి దందా విచ్చలవిడిగా కొనసాగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు.

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం పర్వేదుల రెవిన్యూపరిధిలోని కోమటికుంట తండా శ్మశానవాటిక పక్కన సర్వేనంబర్ 222 లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఉన్న రాళ్ల మట్టిగుట్టలను ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఎర్రమట్టి టిప్పర్లతో పెద్దవూర మండలకేంద్రం, అనుముల మండలం హాలియా లోని వెంచర్లకు అక్రమంగా తరలిస్తున్నారు. రాత్రి పగలు అధికారులు కనుచూపుల్లోనే జరుగుతున్నా పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కోమటి కుంట తండా, బాసోని బావి తండా గ్రామాల మధ్యలో ఉన్న మట్టిని రాత్రి, పగలు వేళలో టిప్పర్ల తో పెద్దవూర వెంచర్లకు తరలిస్తున్నారు. రాజకీయనాయకుల సహకారంతో, టిప్పర్ల తో లక్షలాది రూపాయల విలువైన ప్రభుత్వ భూముల్లో మట్టిని బయట ప్రాంతాలకు తరలిస్తున్నారని చర్చించుకుంటున్నారు. అంతే గాక కొంతమంది ఎలక్ట్రా నిక్ మీడియా కు సంబంధించిన టిప్పర్లు కూడా మట్టిని తరలిస్తుండడంతో ఎలక్ట్రానిక్ మీడియనా లేక మట్టి మాఫియానా అని మండలం ప్రజల చర్చించుకుంటున్నారు.

ప్రభుత్వ అదాయానికి గండి

మండలంలోని పలు గ్రామాల్లో మట్టిని అక్రమంగా తరలించుకుపోతున్నారు. ప్రభుత్వ స్థలాల్లో గానీ, ప్రైవేట్ భూముల నుంచి మట్టిని తరలించాలంటే తప్పనిసరిగా గనులు, భూగర్భ శాఖ, రెవెన్యూ శాఖల నుంచి అనుమతులు పొందాలి. ఒక క్యూబిక్ మీటర్ మట్టికి 42 రూపాయల చొప్పున సీనరేజీ పన్ను చెల్లించాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తరలించుకుపోతున్నారు. రాత్రివేళల్లో ఈ దందా ఎక్కువగా జరుగుతున్నది. జేబీసీలతో మట్టిని తోడి టిప్పర్లలో లోడింగ్ చేసి విక్రయించుకుంటున్నారు.

ఎర్రమట్టికి పెరిగిన డిమాండ్

ఇటీవల భూముల ధరలకు రెక్కలు రావడంతో చాలామంది రైతులు తమ వ్యవసాయ భూములను రియల్ఎస్టేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు, వివిధ వ్యాపారులు చేసి కూడబెట్టుకున్న సొమ్మును చాలా మంది భూములపై పెట్టుబడులు పెడుతున్నారు. ఏనాటికైనా భూముల విలువలు పెరుగుతాయి తప్ప తగ్గవనే భావన నెలకొన్నది. దీంతో భూములను కొనుగోలు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లలో భూములను చదును చేసి అంతర్గత రోడ్లను నిర్మిస్తున్నారు. ఈ రోడ్ల కోసం ఎర్రమట్టిని ఉపయోగిస్తున్నారు. అలాగే భవనాల నిర్మాణాల కోసం పిల్లర్లు నిర్మించిన తర్వాత బరంతి నింపేందుకు మట్టిని వాడుతున్నారు. సాగర్ నియోజకవర్గం లో ఎక్కువగా ఎర్రటి నేలలు ఉండడంతో మట్టి మాఫీయా ఎర్రమట్టి పై కన్నేసింది. కొన్ని రోజుల నుంచి వేల క్యూబిక్ మీటర్ల మట్టిని అక్రమంగా తరలించుకుపోవడం గమనార్హం.

మట్టిని తరలిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.. తహసీల్దార్ ఎస్ సరోజ పెద్దవూర

పెద్దవూర మండలం కోమటికుంటతండా సర్వే నంబర్ 222 లో నుంచి మట్టిని తరలిస్తున్నట్లు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మేము సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలిస్తాం. మట్టిని తరలించినట్లు తెలిస్తే అక్కడ ఉన్న జేసిబిని టిప్పర్లను సీల్ చేస్తాం. అక్రమంగా మట్టి తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

-యథేచ్ఛగా సాగుతున్న అక్రమ దందా

నియోజకవర్గం లో అక్రమ మట్టి దందా యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. అధికారులకు ఫిర్యాదులు అందుతున్నా సంబంధిత అధికారులు పెద్దగా స్పందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఒకవేళ అధికారులు సాహసించి వాహనాలను పట్టుకుంటే అధికార పార్టీ నాయకుల నుంచి వెంటనే ఫోన్లు వస్తున్నాయి. వాహనాలను విడిచి పెట్టకుంటే బదిలీల పేరిట అధికారులను బెదిరింపులకు గురిచేస్తున్నారనే ప్రచారం జరుగుతున్నది. అధికార పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు ఇతరులు కూడా మట్టి అక్రమంగా దందా చేస్తున్నారు. ఒక టిప్పర్ మట్టిని విక్రయించడం ద్వారా 4 వేల నుంచి 6 వేల రూపాయల వరకు ఆర్జిస్తున్నారు. రాత్రి వేళల్లో టిప్పర్లను రోడ్లపై తిప్పడం వల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయి. పెద్దవూర మండలం కోమటికుంట తండా లోఉన్న ప్రభుత్వ భూమిలో ఉన్న గుట్టలనుంచి నిరంతరంగా మట్టిని తోడకపోతున్నారని భాసోనిబావి తండా, కోమటి కుంట తండా గిరిజనులు చెబుతున్నారు.ఎక్కడి కక్కడే రెవెన్యూ, గనులు, భూగర్భ శాఖాధికారులకు మామూళ్ల ముట్టజెబుతూ దందాను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు కూడ ఉన్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి దందాను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిబ్రవరి 2న చలో సాగర్

- ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా
- ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని డిమాండ్
- విలేకరుల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ- మిర్యాలగూడ



నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 2న చలో సాగర్ కార్యక్రమం చేపట్టినట్లు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ నియోజవర్గాలలో బోర్లు బావుల కింద సుమారు 30శాతం వరి పంట సాగు చేశారని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల బోర్లు బావులు ఎండిపోతున్నాయని, దాని ఫలితంగా చేతికి వచ్చిన వరి పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు నీటి నిల్వను బట్టి ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని ఎస్ఎల్బీసీ వరద కాలువకు నీళ్లు ఇవ్వాలన్నారు. భవిష్యత్తు అవసరాల రీత్యా ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ముందుగా ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటల నింపి భూగర్భ జలాలు పెంపొందించాలన్నారు. దాంతో పంట పొలాలు చేతికి వస్తాయని చెప్పారు. ప్రస్తుతం నీటి విడుదల కాకపోతే పంటలు ఎండిపోయి భవిష్యత్తులో కరువు ఏర్పడుతుందని దాని ఫలితంగా కార్మికులకు ఉపాధి కరువై రైస్ మిల్లులు మూతపడతాయని,బియ్యం ధరలు కూడా పెరుగుతాయని చెప్పారు. ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆల్మట్టి ద్వారా నీటిని తెప్పించుకొని ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని కోరారు. నీటి విడుదల కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమం నిర్వహించామని ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి కూడా తీసుకెళ్లామని గుర్తు చేశారు. జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు నీటి విడుదలపై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. దీనికోసం ఫిబ్రవరి 2న చలో సాగర్ చేపట్టినామని ఉమ్మడి నల్గొండ జిల్లా లోని ఆయకట్టు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎస్ ఈ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నూకల జగదీష్ చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, సత్యనారాయణ రావు, పగిదోజు రామ్మూర్తి, పాపా నాయక్, సైదులు, గుణగంటి రామచంద్ర పాల్గొన్నారు.

బైకు అదుపు తప్పి ఒకరు మృతి

- మరొకరికి గాయాలు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

బైకు అదుపు తప్పి చెట్టుకు ఢీ కొట్టడంతో ఒకరు మృతిచెందగా మరొకరికి గాయాలైన సంఘటన మంగళవారం చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద జరిగింది. ఎస్ఐ డి.సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నుండి హైదరాబాదుకు వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు బైక్ పై అతివేగంతో వెళ్తున్నారు. పెద్దకాపర్తి వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టింది. మధు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, బద్రికి తీవ్ర గాయాలయ్యాయి . గాయాలైన వ్యక్తిని నల్గొండ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సామేల్

నవతెలంగాణ -శాలిగౌరారం



మండలంలో మంగళవారం ఎమ్మెల్యే మందుల సామేల్ పలు అభివృద్ధి కార్యాలక్రమాలను ప్రారంభోత్సవాలు చేశారు. మని మద్దె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అదేగ్రామంలో అశోక్ అనే వ్యక్తి మరణించగా వారి కుటుంబానికి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. భైరవుని బండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలకు నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ ,వంటగదులు ఉన్నత పాఠశాల డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ తాహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీచేశారు.ఆకారం గ్రామంలో నూతన హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాల్ సింగ్, ఆర్ఐ నవీన్, ఎంపీఓ సుధాకర్, ఎస్ఐ సతీష్ ,జెడ్పీటీసీ ఎర్ర రణీల - యాదగిరి, ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ శాలిగౌరారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందల సమరం రెడ్డి, బైరన్ బండ సర్పంచ్ దండ రేణుక -అశోక్ రెడ్డి, వల్లాల సర్పంచ్ ఇంతియాజ్, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ- చిట్యాలటౌన్



ఎన్ని కష్టాలు వచ్చినా నాతో కలిసి నడిచిన ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకుంటానని నకిరేకల్‌కు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి ,వనిపాకల, వెంబాయి ,తాళ్లవెల్లంల, బోయగుబ్బ, మొగిలిదొరి గ్రామాలలో సుమారు 50 లక్షల వ్యయంతో డ్రైనేజీ ,సిసి రోడ్లు, కల్వర్టు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. వట్టిమర్తి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, యాదవ సంఘం భవన%శీ%ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా తన వెంట నడిచిన కార్యకర్తలను కాపాడుకుంటానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , సర్పంచులు, ఎంపీటీసీలు , పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ తెలంగాణ మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

పీఆర్‌టీయూ తెలంగాణ మండల నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల గౌరవ అధ్యక్షులు :గురిజాల నరేందర్, ,మండల అధ్యక్షులు చింత యాదగిరి ప్రధాన కార్యదర్శి జూలకంటి మధుసూధన్ రెడ్డి ఉపాధ్యక్షులుసహాయ కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలుముల్ బాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కందిమళ్ళ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్, జిల్లా అసోసిమేట్ అధ్యక్షులు ఆదిమళ్ళ మణిరాజు సి.హెచ్. కళింగాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెరవేరని సీఎంఆర్ లక్ష్యం

- గడువిచ్చినా పూర్తికాని బియ్యం సేకరణ
- 44శాతమే పూర్తయిన ప్రొక్యూర్‌మెంట్
- నేటితో ముగుస్తున్న గడువు
- గడువు పెంచే ఆలోచనలో ప్రభుత్వం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వం కొనుగోలు చేసిన దొడ్డు రకం ధాన్యాన్ని మిల్లింగ్

క్ర సం	వివరాలు	ధాన్యం కేటాయింపు	ఇవ్వాల్సిన సీఎంఆర్	దిగుమతైన సీఎంఆర్	బకాయి
1	ఎఫ్‌సీఐ రా రైస్	356435	238811	16994	221817
2	ఎఫ్‌సీఐ బాయిల్డ్ రైస్	332500	226100	187920	38180
3	సీఎస్‌సీ సన్నబియ్యం	2866	1920	0	1920
	మొత్తం	691801	466832	204914	261918

చేసేందుకు మిల్లులకు అప్పజెప్పారు. గత యాసంగికి సంబంధించిన బియ్యం సేకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అధికారులకు అనేక సార్లు సమీక్ష జరిపి బియ్యం సేకరణపై దృష్టి సెట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. అందులో భాగంగానే జిల్లా అధికారులు గడువులోపు బియ్యం చెల్లింపు చేయాలని మిల్లులకు పలుమార్లు మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే రెండు సార్లు గడువు పెంచిన ప్రభుత్వం జనవరి 31 చివరి గడువు విధించింది.దాంతో నేటీతో గడువు ముగియనుంది. అప్పటిలోగా యాసంగి బియ్యం సేకరణ వంద శాతం పూర్తి కావాలని ప్రభుత్వం ఆదేశించగా ఆ మేరకు బియ్యం ప్రొక్యూర్‌మెంట్ పెట్టాలని అధికారులు మిల్లులపై ఒత్తిడి తీసుకొచ్చారు. కాని పూర్తి స్థాయిలో బియ్యం సేకరణకు జరగక పోగా జిల్లా వ్యాప్తంగా మంగళవారం నాటికి 44శాతం వరకు మాత్రమే బియ్యం సేకరణ జరిగింది. గడువులోగా బియ్యం సేకరణ పూర్తి కాకపోతే 50శాతం బియ్యాన్ని టెండర్ల ద్వారా మిల్లర్లకు అమ్మేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. దీనికితోడు పూర్తిస్థాయిలో బియ్యం సేకరణకు గాను ప్రభుత్వం మరో రెండు నెలలు గడువు పెంచేందుకు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కాగా జిల్లా వ్యాప్తంగా 120 రైస్ మిల్లులకు గత యాసంగిలో 6,91,801 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు అప్పగించారు. దీన్ని మిల్లింగ్ చేసి 4,66,832 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాలి. కాని మంగళవారం నాటికి 2,04,914 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే వచ్చింది. ఇంకా 2,61,918 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉంది.

సీఎంఆర్‌ను వెంటనే చెల్లించాలి
వెంకటేశ్వర్లు (డీఎస్‌వో)

జిల్లాలో ఆయా మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ బియ్యాన్ని వెంటనే చెల్లించాలి. ప్రభుత్వం విధించిన గడువు మంగళవారంతో ముగుస్తుంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా క్షీక్షశాతం సీఎంఆర్ సేకరణ జరిగింది. మిగిలిన బియ్యం కూడా మిల్లర్లు చెల్లింపు చేయాలి. గడువు పెంపు విషయంపై ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా నడుచుకుంటాం.

సీఎంఆర్ చెల్లింపు గడువు పెంచాలి
గౌరు శ్రీనివాస్ (మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మిర్యాలగూడ)

కస్టమ్ మిల్లింగ్ రైస్ చెల్లింపుకు గడువు పెంచాలి

మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో 70 రైస్ మిల్లులకు యాసంగి సీజన్ ధాన్యం సీఎంఆర్‌కు ఇవ్వగా 1.35లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వానికి చెల్లించాం. ఇంకా మిగిలిన బియ్యం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాం. కొంత గడువు ఇస్తే వందశాతం సీఎంఆర్ చెల్లింపు చేస్తాం. గత వానాకాలంలో సీఎంఆర్ ఇచ్చిన చెల్లింపులో వందశాతం పూర్తి చేశాం. మిల్లుల వద్ద ఉన్న సీఎంఆర్ బియ్యంకు ప్రభుత్వం టెండర్లు వేస్తే కొనేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం.

ఆరుగురు దొంగలు అరెస్ట్

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ

నవతెలంగాణ -మిర్యాలగూడ



మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లలో కాపర్ వైరు, ఆయిల్ చోరీకి పాల్పడిన ఆరుగురిని అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డీఎస్పీ పి. వెంకటగిరి తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెడు వ్యాసనాలకు బానిసలైన నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు సంపాదించే సులువైన మార్గాన్ని ఆలోచించి యూట్యూబ్ ద్వారా ట్రాన్స్‌ఫార్మర్ లోని కాపర్, ఆయిల్ తీయడం ఎలా అని తెలుసుకున్నారు. రాత్రి వేళ మోటార్ సైకిల్స్ పై తిరుగుతూ జనం లేని ప్రదేశాల్లో పొలాలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పగుల గొట్టి వాటిలో నుండి కాపర్ వైర్, ఆయిల్ తీసి భద్ర పరచి డబ్బులు అవసరం ఉన్నప్పుడు అమ్ముకుంటున్నారు. మిర్యాలగూడలో రెండు దొంగ తనాలు, వేములపల్లిలో 2, త్రిపురారంలో 2, ఖమ్మం జిల్లా నెలకొండపల్లిలో 1 కాపర్ వైర్, ఆయిల్ దొంగలించాచారు. ఇలా దొంగలించిన సొత్తును విక్రయించేందుకు ముప్పారం నుండి రెండు బస్తాలలో కాపర్ వైర్ తీసుకొని మిర్యాలగూడలోని స్క్రాప్ దుకాణానికి వస్తుండగా హనుమాన్ పేట్ ఫ్లై ఓవర్ వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తున్న పోలీసులను చూసి పారి పోతుండగా వారిని పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న కాపర్ వైరును స్వాధీనం చేసుకున్నారు.. సుమారు 305 కిలోల కాపర్ వైర్, 3బైకులు, ఒక స్మార్ట్ ఫోన్, 2కీ పాడ్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కుంచం కోటేష్, రూపాణి గోపి, రూపానీ అలియాస్ కుపానీ నాగయ్య, వరికుప్పల శీను, ఒరుసు నాగరాజు, కుంచం విజయ్ లను అరెస్టు చేసి స్థానిక జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారు.. కేసును చేదించడంలో కృషి చేసిన ఇన్‌స్పెక్టర్ ఎ. నర్సింహారావు, ఎస్ఐలు ఎస్. కృష్ణయ్య, బి. రాంబాబు, విజయ్ కుమార్, వీరశేఖర్, హెడ్ కానిస్టేబుల్ పి. వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్స్ రవి, కె. నరేష్ కుమార్, ఎండి. అక్బర్, రామకృష్ణలను జిల్లా ఎస్పీ చందన దీప్తి అభినందించారని తెలిపారు. వీరికి రివార్డుల కోసం సిఫార్సు చేస్తామన్నారు.

ఎంపీపీ చొరవతో దోనియాలకు బస్సు సౌకర్యం

నవ తెలంగాణ- కొండమల్లేపల్లి

ఎంపీపీ చొరవతో దోనియాలకు బస్సు సౌకర్యం మంగళవారం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని దోనియాల గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, యువకులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్ యాదవ్ విజ్ఞప్తి మేరకు గ్రామస్తులతో కలిసి కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడంతో విద్యార్థులు, యువకులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -నకిరేకల్

విశ్వహిందూ పరిషత్ నకిరేకల్ శాఖ ఆధ్వర్యంలో మండలస్థాయి శ్రీ మద్భగవద్గీత శ్లోకాల పోటీలలో న్యూ విజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ బి అశోక్ కుమార్ తెలిపారు పాఠశాలకు చెందిన ఇ. విశ్వదిక్ మండల ప్రథమ బహుమతి, బి. శ్రీనిధి ద్వితీయ బహుమతి, ఎం. నిశిత తృతీయ బహుమతులు గెలుపొందారని తెలిపారు. 6వ తరగతికి చెందిన ఇ. సౌగంధిక, జి. దీక్షిత కన్సోలేషన్ బహుమతులు, 11 మంది విద్యార్థులు ప్రశంశా పత్రాలు, షీల్డు సాధించారన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు అభినందించారు..



చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- ఎక్సైజ్ ఎస్సై లు రామకృష్ణ, పర్వీన్
- లిటిల్ ఫ్లవర్‌లో క్రీడల పండుగ

నవతెలంగాణ -మిర్యాలగూడ



పట్టణంలోని హౌజింగ్ బోర్డులో లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో మంగళవారం క్రీడల పండుగను నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఈ సంవత్సరం కూడా క్రీడల పండుగను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు డి.రామ కృష్ణ, షేక్ పర్వీన్‌లకు విద్యార్థులు వినోద్ చంద్రన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ను చేబూని, స్కూల్ పేరు ఉన్న బ్యాండ్‌లను ధరించి సైనికుల మాదిరి మార్చ్ ఫాస్ట్ ప్రదర్శించి అతిథులకు స్వాగతం పలికారు. వివిధ విభాగాల అధిపతులు పూలబొకేలతో అతిథులను సత్కరించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ రామ కృష్ణ మాట్లాడుతూ పిల్లలు ఆటలు ఆడటం వల్ల శారీరకంగా, మానసికంగా చైతన్య వంతులవుతారని చెప్పారు. ప్రారంభ ఉపన్యాసంలో పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ మాట్లాడుతూ ఈ క్రీడల వల్ల పిల్లలు చురుకుగా తయారై, చదువులో కూడా ఎంతో మంచిగా రాణిస్తారని చెప్పారు. పట్టణ అధ్యక్షుడు నూకల వేణు గోపాల రెడ్డి మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ పిల్లల అన్ని విషయాల్లో జాగ్రత్తలు తీసుకుంటూ మంచి పౌరులుగా తీర్చి దిద్దటంలో చాలా పేరేన్నికగన్నదన్నారు. తదనంతరం సబ్ ఇన్‌స్పెక్టర్‌లు జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. వివిధ రకాల అవుట్, ఇండోర్ ఆటలను ఆడారు. స్థానిక ప్రైవేట్ హిస్టరీ లెక్చరర్ సిహెచ్. రవికుమార్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కెకె. జీన్సీ జయరాజన్, డ్రిల్ మాస్టర్లు పి. శంకరబాబు, నీలం రమేష్ పాల్గొన్నారు.

రైస్ మిల్లును తనిఖీ చేసిన డీఎస్ఓ

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

జిల్లాలోని రామ్ లక్ష్మణ్ రైస్ మిల్లును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. వెంకటేశ్వర్లు, డిఎం. నాగేశ్వరరావు తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2022 -23 సంవత్స రానికి సంబంధించి మిల్లులకు 44576 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సిఎంఆర్ డెలివరీ కోసం ఇవ్వగా ఈనెల 27 నాటికి మిల్లులు తమకు ఇచ్చిన టార్గెట్ ప్రకారంగా 299812 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని అందించి టార్గెట్ ను 100 శాతం పూర్తి చేసినట్టు తెలిపారు. అదేవిధంగా రబి సీజన్ 2022-23 కు సంబంధించి 691779 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సీఎంఆర్ డెలివరీ కోసం ఇవ్వగా 201028 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇచ్చి 43 శాతం టార్గెట్‌ను పూర్తి చేసినట్లు వివరించారు.

'పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి'

నవతెలంగాణ-అర్వపల్లి



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోని నిరుద్యోగుల పక్షాన నిలబడి నిజాయితీగా పనిచేసే వ్యక్తిని ఎన్నుకోవాలని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధరూరి యోగానందచార్యులు అన్నారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయి మూడేండ్లు నిండిన పట్టభద్రులు ఫారం- 18 ద్వారా ఫిబ్రవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు కోసం డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడీకార్డు, పాస్‌ఫొటోతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి ఆ ఫామ్‌పై గెజిటెడ్ అధికారులతో అటెస్టేషన్ చేయించి తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు.

'విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి'

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రతిఒక్కరూ విద్యార్థిదశ నుండే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సఖీ కోఆర్డినేటర్ చైతన్య అన్నారు.మంగళవారం తుంగతుర్తి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా సఖీ కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులకు ఫోక్సో చట్టం,లింగ వివక్ష,సమానత్వం,పిల్లల అక్రమ రవాణా పై,అవగాహన కల్పించారు.వివిధ రకాల హెల్ప్ లైన్ నెంబర్లను విద్యార్థులకు గుర్తుండే విధంగా ఉదాహరణతో వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు భాస్కర్,ఉపాధ్యాయులు సహదేవ్,కృష్ణవేణి, రవికుమార్, హరికృష్ణ, రాజన్న,రాజు,సఖీ సెంటర్ బాధ్యులు హేమలత,సుజాత,శైలజ పాల్గొన్నారు.



మంత్రి కోమటిరెడ్డి సందీప్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ సందీప్‌రెడ్డిపై వీధి రౌడిగా ప్రవర్తించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సందీప్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్,జెడ్పీ చైర్మెన్ గుజ్జదీపిక డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.మంత్రి అనే సోయిలేకుండా జెడ్పీ చైర్మెన్‌ను నిందించడం హేయమైన చర్య అన్నారు. ఆయన చర్య ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదన్నారు.ఇలాంటి దుర్మార్గపు చర్యకు ఏమంత్రి పాల్పడలేదన్నారు.సందీప్‌రెడ్డి గ్యారంటీల అమలుపై ప్రశ్నించినందుకే దాడి చేశారని ఆరోపించారు.ప్రోటోకాల్ వ్యక్తి పై పోలీసులను అడ్డం పెట్టుకుని అరాచకం చేశారని తెలిపారు.మాజీమంత్రి మాధవరెడ్డి, ఉమా మాధవరెడ్డి లాంటి మచ్చలేని నాయకులు కుటుంబానికి చెందిన వ్యక్తిపై మంత్రి ఇలాంటి చర్యకు పాల్పడడం దుర్మార్గమన్నారు. కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసులతో ఏకమై గూండాయిజం చేస్తారా అని ప్రశ్నించారు.ఎప్పుడు ఏం మాట్లాడతాడో తెలవకుండా కోమటిరెడ్డి ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు.ప్రతిపక్షాలపై నిరంకుశం, ఆటవికపాలనను తలపిస్తుందన్నారు.తమ పాలనలో ఇలాంటి చర్యలకు ఎప్పుడు పాల్పడలేదని తెలిపారు.ఒళ్లు దగ్గర పెట్టుకుని ప్రవర్తించాలన్నారు.మీ చర్యలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రజా సేవకు రావాల్సిన వాళ్ళు దోచుకునేందుకు లంకెబిందెలు దోలాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఇలాంటి చర్యల వల్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదన్నారు.జెడ్పీ చైర్మెన్ సందీప్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.రక్షణ కల్పించాల్సిన పోలీసులే దాడి చేస్తారా అని ధ్వజమెత్తారు.ఈ సమావేశంలో నాయకులు వై .వెంకటేశ్వర్లు,నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఉప్పల ఆనంద్,కోడి సైదులు తదితరులు పాల్గొన్నారు.



కోదాడ మాజీ ఎంపీపీ ఇంటి వద్ద ఉద్రిక్తత

- **తమ భూమిని ఆక్రమించారని టెంటు వేసి ఆందోళన**
- **ఇంటిని సీజ్ చేసిన అధికారులు**

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో మాజీ ఎంపీపీ ఇంటి ముందు నాయీబ్రాహ్మణులు టెంట్ వేసి



ఆందోళన మంగళవారం చేస్తున్నారు.వివరాల్లోకి వెళ్తితే గుడిబండ గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణులు సర్వే నెంబర్ 452 లో ఎకరం 7 గుంటల భూమి ఎంపీపీ ఆక్రమించిందని ధర్నాకు దిగారు.గతంలో ప్రభుత్వాన్ని, అధికారాన్ని అడ్డు పెట్టుకొని తమ భూమిని ఆక్రమించిందని వాపోయారు.మాజీ ఎంపీపీ కవిత అనుచరులు నాయీ బ్రాహ్మణులు పరస్పరం ఒకరి పై ఒకరు దాడి చేసుకున్నారు. మాకు న్యాయం చేసే వరకు ఇక్కడ నుండి కదిలేది లేదని టెంట్ వేసి ధర్నా చేస్తున్నారు.ఇప్పటికే వివాదంలో ఉన్న స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి నిర్మాణం చేపట్టిన మాజీ ఎంపీపీ, గత ప్రభుత్వంలో అధికారులను, ఎమ్మెల్యేను, పోలీసులను అడ్డు పెట్టుకొని తమను అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిందని నాయీబ్రాహ్మణులు ఆరోపించారు.తమ పూర్వీకుల నుండి ఈ స్థలం తమ ఆధీనంలోనే ఉందని, ధరణిలో కూడా తమ పేరనే ఉందని, ఇప్పటికి తమ పేరే రికార్డులలో వస్తుందని పేర్కొన్నారు.సంఘటనా స్థలానికి చేరుకున్న కోదాడ రూరల్, టౌన్ పోలీసులు, రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.వివాదంలో ఉన్న స్థలం వద్దకు చేరుకున్న తహసీల్దార్ సాయిగౌడ్ ఇరువురి వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించారు. అనంతరం అధికారులు ఇక్కడ నుండి వెళ్లాలని తెలియజేశారు. దీంతో నాయీబ్రాహ్మణులు మాజీ ఎంపీపీకి సంబంధించిన కార్లు అన్ని తొలగిస్తేనే మేము వెళ్తామని భీష్మించుకూర్చున్నారు. ఎంత చెప్పినా వెళ్లకపోవడంతో టెంట్ కింద ధర్నా చేస్తున్న బాధితులను బలవంతంగా లాక్కుని వెళ్లి పోలీస్ వాహనాల ద్వారా టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆర్డీవో బాధితుల స్థలంలో ఉన్న ఇంటిని సీజ్ చేశారు.

కోదాడ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- **ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి**

నవతెలంగాణ-కోదాడరూరల్



నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం అనంతగిరి, కోదాడ మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం సీసీరోడ్ల నిర్మాణంతో పాటు డ్రయినేజీ నిర్మాణాలను చేపట్టనున్నట్టు తెలిపారు. పూర్తిస్థాయిలో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజలకు జవాబుదారీతనంగా పనిచేయాలని,అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.త్రిపురవరం గ్రామంలో ఆశ వర్కర్లు ప్రతినెలా తప్పనిసరిగా రెండు నార్మల్ డెలివరీ కండిషన్ ఎత్తివేయాలని, జీతాలు కూడా రెండు నెలలుగా అందడం లేదని, ఆశావర్కర్లకు, ఏఎన్ఎంలకు డీఈఓను ఏర్పాటు చేయాలని, మినీ హెల్త్‌సెంటర్‌ను సైతం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు.స్పందించిన ఎమ్మెల్యే లిఖితపూర్వకంగా సమస్యలను అందించాలని కోరారు.అనంతరం వైద్య సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, ఎంపీపీ మల్లెలరాణి, చుండూరు వెంకటేశ్వర్లు,జెడ్పీటీసీ కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు సీతారామరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటాచారి, సర్పంచులు సాథినేని లీల అప్పారావు, వీరేపల్లి సుబ్బారావు, లంకెల అలివేలు మంగమ్మ తిరపయ్య పద్మ జబ్బార్, కుక్కడపు నాగరాజు, సైదులు, ఎస్‌కే.లతీఫ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

'పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో జరగనున్న ఉపఎన్నికల్లో నవంబర్ 1 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్ తెలిపారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకున్న వారు సైతం తిరిగి ఆన్‌లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఆఫ్ లైన్‌లో నమోదు చేసుకునే వారు ఫారం 18 పూర్తి చేసి ఒక ఫోటోతో సంబంధించిన డిగ్రీ సర్టిఫికెట్ జిరాక్స్ సాధారణ ఓటు హక్కు జీరాక్స్‌తో జతపరిచి తాసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. ఓటు హక్కు ఫిబ్రవరి 6వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చన్నారు.పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ ద్వారా ఓటుహక్కు నమోదు చేసుకోవాలన్నారు.

బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షించదగ్గ విషయం

నవతెలంగాణ-నాగారం

రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పించడం ఆశించదగ్గ విషయమని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దాసరి లింగస్వామియాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం కే దక్కుతుందని తెలిపారు.

'సంఘ అభివృద్ధికి పాటుపడుతా'

నవతెలంగాణ-సూర్యాపేట



నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులందర్ని కలుపుకొని సంఘ అభివృదికి పాటుపడుతానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రెవ. డా.జలగం జేమ్స్ అన్నారు.మంగళవారం స్థానిక మన్నాచర్చిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో ఆత్మకూర్ (యస్) అధ్యక్షులుగా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, గౌరవ సలహాదారులుగా, గౌరవ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉందన్నారు.తన ఎన్నికకు సహకరించిన పాస్టర్స్‌కు, కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బిషప్ సీహెచ్.సాల్మన్‌రాజు మాట్లాడుతూ అతిత్వరలో మిగతా కమిటీలను కూడా నాలుగు మండలాలతో సమన్వయం చేసి పూర్తిచేస్తామని తెలిపారు. నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిఫ్ నూతనకమిటీని గౌరవఅధ్యక్షులు బిషప్ సీహెచ్.సాల్మన్‌రాజు, బిషప్ దుర్గంప్రభాకర్, ఎం.హాజర్య, గౌరవ సలహాదారులు రెవ. డా రెమడాల రూబెన్, రెవ.బొక్కఏలీయారాజు,పాస్టర్ రాజబాబు ఆధ్వర్యంలో డా. పి. జాన్ మార్క్ అధ్యక్షతన ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా రెవ డా.జలగం జేమ్స్, ఉపాధ్యక్షులుగా పాల్వాయి కోర్నెలి, మామిడి క్రిష్టాఫర్,ప్రధాన కార్యదర్శిగా బానోత్ సామెల్,సహా కార్యదర్శిగా ఆర్.మోజెస్, మిద్దె నతనియెల్,కోశాధికారిగా శాగా యాకోబు,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొజ్జ ప్రశాంత్‌కుమార్, కోకన్వీనర్‌గా సైదానాయక్‌లను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు రెవ. గాబ్రియేల్,పట్టణ ప్రధాన కార్యదర్శి ధరావత్ లాకునాయక్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు జాన్‌పాల్, పట్టణ కోశాధికారి రెవ.ఆర్.స్పర్జన్‌రాజు,పట్టణ కన్వీనర్ వి.పిలిఫ్,పాస్టర్ కుర్ర అపోలో,పెన్‌పహాడ్ అధ్యక్షులు డి. జాన్‌ప్రకాష్, పాస్టర్ కొండేటిలాజర్,ఆత్మకూర్(ఎస్) మండలఅధ్యక్షులు రెవ. డా.గుంటూరు శాంతయ్య,రూరల్ అధ్యక్షులు రెవ.ఎల్క ప్రభాకర్ పాల్గొన్నారు.



చిల్లేపల్లి సహకార సంఘం చైర్మెన్‌పై వీగిన అవిశ్వాసం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని చిల్లేపల్లి సహకార సంఘం చైర్మెన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని జిల్లా కోఆపరేటివ్ అధికారి ఎన్.శ్రీధర్ తెలిపారు.మంగళవారం నిర్వహించిన అవిశ్వాస సమావేశానికి సభ్యులెవ్వరూ హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగినట్టు ప్రకటించారు. సంఘంలో మొత్తం 13 మంది సభ్యులు ఉండగా డైరెక్టర్ కొండ పిచ్చయ్య మృతి చెందగా 12 మంది సభ్యులు ఉన్నారు.పదిమంది సభ్యులు చైర్మెన్‌పై అవిశ్వాస సమావేశం పెట్టాలని ఈనెల 8న డీసీఓకు,కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.కాగా జనవరి 12న డీసీఓ శ్రీధర్ ఈనెల 30న అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్లకు నోటీసులు అందించారు. మంగళవారం జరిగిన అవిశ్వాస సమావేశానికి ఏ ఒక్క డైరెక్టర్ హాజరుకాకపోవడంతో అవిశ్వాసం వీగినట్టుగా ప్రకటించారు.ఆయన వెంట ఆఫీస్ అసిస్టెంట్ రిజిస్టార్ కె.పద్మజ, ఫీల్డ్ అసిస్టెంట్ రిజిస్టార్ బి.రాజశ్రీ పాల్గొన్నారు.



ఘనంగా సర్పంచుల వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-మద్దిరాల

ఈనెల 31తో సర్పంచుల పదవి కాలం ముగుస్తుండడంతో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులతో సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా తహసీల్దార్ అమీన్‌సింగ్,ఎంపీడీవో సరోజ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు పదవి విరమణ అనేది ప్రతి ఐదేండ్ల తర్వాత సర్వసాధారణమన్నారు.ప్రజలు తమ మీద నమ్మకంతో ఎన్నుకుంటారని, ప్రజాప్రతినిధి తాను చేసిన అభివృద్ధే వారి కొలమానామని తెలిపారు.మద్దిరాల మండలంలో సర్పంచులు అధికారులకు సహకరించారని, పదవి విరమణ పొందుతున్న ప్రతి సర్పంచికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.అనంతరం సర్పంచులను అధికారులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్పీటీసీ కన్నా సురంభా వీరన్న, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్, తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మమురారి, ఎస్సై మధు, బరపటి ఉపేందర్, కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి, సిలువేరు భవాని లింగరాజు,దామెర్ల వెంకన్న, వెలుగువెంకన్న,అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి,సురారపు గౌతమిరాజు, వీరన్న, లావుడ్యవెంకన్న,ఆంగోతు కోమలి, పలువురు ఎంపీటీసీలు, అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఎస్సై మధుకు సన్మానం

నవతెలంగాణ-మద్దిరాల

మద్దిరాల మండల నూతన ఎస్సై మధును పోలుమల్ల సర్పంచ్ భవాని లింగరాజు, కాంగ్రెస్ గ్రామఅధ్యక్షుడు ఏలేటి శ్యామ్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మామునూరి ఉపేందర్ మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలానికి నూతనంగా ఎస్ఐగా విచ్చేసిన పి.రవీందర్‌ను మంగళవారం బీఎస్పీ మండల నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు మండలప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుగ్గిళ్ల శ్యామసన్, కొండమీది బుచ్చిబాబు, సైదులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీ ఏన్నిక

నవతెలంగాణ-మునగాల



మండలపరిధిలోని విజయరాఘవాపురంలో మంగళవారం సీనియర్ సిటిజన్ అసోసియేషన్ టాస్కా గ్రామ కమిటీ ఎన్నిక ఆ సంఘం మండల అధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.కని పెంచిన వారిని పోషించే బాధ్యత పిల్లలదేనని చెప్పారు.ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు వివక్షకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధాప్యంలో తిండి, బట్ట, కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు.తల్లిదండ్రుల బాగోగులు చూసుకొంటూ సమాజంలో మంచిపేరు సంపాదించుకోవాలని సూచించారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సుంకరి సైదయ్య,ఉపాధ్యక్షులుగా గుండు నర్సయ్య,కార్యదర్శిగా దొంగరి వెంకటేశ్వర్లు,స హాయకార్యదర్శి దొంగరి శ్రీనివాస్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సుంకరి పిచ్చయ్య, కోశాధికారిగా మొగిలిచర్ల రామయ్య,కార్యవర్గ సభ్యులుగా సుంకరి రామస్వామి, గన్నా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

మోడల్‌కాలనీ నిర్మాణాలకు నిధులు మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద గల మోడల్‌కాలనీ నిర్మాణాలకు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిధులు మంజూరు చేయించడం పట్ల మంగళవారం కాంగ్రెస్ నాయకులు హ ర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరా సెంటర్ లో ప్రధాన రహదారిపై రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మోడల్ కాలనీ నిర్మాణాన్ని కనీసం పట్టించుకోకుండా కాలయాపన చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రారంభించిన మోడల్‌కాలనీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిందన్నారు. నిరుపేదల సొంతింటి కల నిజం చేయడమే ధ్యేయంగా మంత్రి నిధులు మంజూరు చేయించి మరొకరు అభివృద్ధి ప్రదాతగా నిరూపించుకు న్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంత గాని శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, కోలపూడి యోహాను,వల్లపుదాసుకృష్ణ, ఎస్‌కె.సైదా, ఐలవెంకన్నగౌడ్, పోతులజ్ఞానయ్య, వీరబాబు, మేళ్లచెరువు ముక్కంటి పాల్గొన్నారు.



గాయపడ్డ అనిల్‌ను పరామర్శించిన జర్నలిస్టులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సూర్యాపేటలోని గండూరి బ్రదర్స్ షాప్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నీ విలేకరి బచ్చు అనిల్‌కుమార్‌ను సహచర జర్నలిస్టులు మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.తన టు వీలర్‌పై మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం ముగించుకొని శంకర్ విలాస్ వైపు వస్తుండగా రోడ్డుకు అటు పక్కగా వస్తున్న రెండు బైకులు ప్రమాదవశాత్తు అనిల్ బైకును ఢీ కొట్టడంతో బైక్ దెబ్బతినడంతో పాటు ఆయన కాలుకు దెబ్బ తగిలింది. ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ బంటు కృష్ణ, బచ్చు పురుషోత్తం, తండు వెంకన్న, కొండ్లే కృష్ణయ్య, ప్రభుకుమార్, దుర్గం బాలు, మల్లికార్జున్, జహీర్, రామచంద్రరాజు, మామిడి శంకర్, మామిడి శ్రావణ్, పిచ్చయ్య, పడిసిరి వెంకట్ తదితరులున్నారు.

జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ఉద్యోగులు పనిచేయాలి

- **కలెక్టర్ వెంకట్రావు**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ఉద్యోగులు ఐక్యతతో పనిచేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని శాసనసభా ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించినందుకు ఇటీవల రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా కలెక్టర్‌ను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.జానిమియా, దున్న శ్యామ్ పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంతరావు, ఆకాష్, శ్రీనాధ్, శేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త పారిశ్రామిక, గ్రామీణబంద్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

ఫిబ్రవరి 16న చేపట్టనున్న దేశవ్యాప్త పారిశ్రామిక, గ్రామీణబంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.మంగళవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సీఐటీయూ కమిటీ సమావేశం ఎం.రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానిమోడీ దేశాన్ని మత ప్రాతిపదికన చీల్చి మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు.ఇప్పటికే పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులను కాలరాసే పని చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే ప్రయత్నం మోడీ ప్రభుత్వము చేస్తోందని ధ్వజమెత్తారు.దేశాన్ని మత ప్రాతిపదికన చీల్చి మూడవ సారి అధికారంలోకి రావాలని కలలు కంటున్న బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.బీజేపీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కార్మికులు, వ్యవసాయ రైతుసంఘాల ఆధ్వర్యంలో వచ్చేనెల 16న జరిగే పారిశ్రామిక గ్రామీణబంద్‌ను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వాసు, కె .వెంకటనారాయణ, చెరుకు యాకలక్ష్మి, వట్టెపుసైదులు, అనంతప్రకాశ్, రన్‌మియా,రణ పంగు కృష్ణ, రామూర్తి, స్వరాజ్యం, వజ్జెసైదులు, గండమల్ల సోమన్న, యాతాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికలకు ముందు డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

పార్లమెంట్ ఎన్నికలకు ముందు డీఎస్సీ నోటిఫికేషన్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలో కుతుబ్‌షాపురం గ్రామంలో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలే తలమానికంగా తీసుకొని ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండి ప్రజల వినతులను స్వీకరించాలని కోరారు.గత ప్రభుత్వాలు ప్రజలకు అందుబాటులో లేకుండా గడీలలో ఉండి దొరల మాదిరిగా ఎవరించి ప్రజల వినతులను స్వీకరించకపోవడం మూలాన వారు ప్రతిపక్షంలో కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.9 ఏండ్లుగా నిరుద్యోగ సమస్య పరిష్కరించకపోవడం వలన సుమారు ఆరు లక్షల మంది టెట్ పాసై ఆకలితో అలమటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల అరవింద్, వెంకటేశ్వర్లు, సైదులు,నర్సయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



'ఐక్యమత్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి'

నవతెలంగాణ-మోతె

ఫొటో అండ్ వీడియోగ్రాఫర్లు ఐకమత్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని ఆ సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం మండలపరిధిలోని మామిళ్లగూడెం సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలాన్ని బట్టి మనం ఎప్పటికప్పుడు ముందంజలో ఉండి కొత్త టెక్నాలజీని నేర్చుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులుగా వేములకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కంపాటి మురళీధర్, కోశాధికారిగా నవిలే లింగయ్య, ఉపాధ్యక్షులుగా శేఖర్, సహాయ కార్యదర్శిగా దండుగుల మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూకుంట్ల పుల్లయ్య,వంగూరి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి బండారు లాలు ,రాగం నగేష్, సంఘం మండల సభ్యులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ
3
యాదాద్రి భువనగిరి
బుధవారం | జనవరి 31, 2024 | www.navatelangana.com

సీనియర్ న్యాయవాది ఆంజనేయులు మృతి



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాది గతంలో ప్రభుత్వ న్యాయవాదిగా పని చేసిన ఆకుల ఆంజనేయులు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ సంబంధిత వ్యాదితో బాధపడుతున్నారు. భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. ఆయన మృతి పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్యతో పాటు పలువురు న్యాయవాదుల పడాల శ్రీనివాస్ మామిడి వెంకట్ రెడ్డి సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నరసింహ, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, గ్రంథాలయ సంస్థల మాజీ జిల్లా చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, వైఎల్ఎన్ఎస్ బ్యాంక్ వైస్ చైర్మెన్ కొలుపుల వివేకానంద సంతాపం వ్యక్తపరిచారు.

ఫిబ్రవరి 1 నుండి ఇంటర్ ప్రాక్టికల్స్

ఫిబ్రవరి 28 నుండి మార్చి19 వరకు వార్షిక పరీక్షలు

నవతెలంగాణ- భువనగిరి

ఇంటర్ ప్రథమ సంవత్సరం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుండి 15 వరకు ప్రాక్టికల్స్ ఉంటాయని ఇంటర్మీడియట్ మోడల్ అధికారి సి రమణి తెలిపారు. మంగళవారం ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. ఫిబ్రవరి 16 నుండి ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ ఉంటాయన్నారు. 17వ తేదీ ఎథిక్స్ మరియు మానవ విలువలు, 19న ప్రకృతి పర్యావరణం (ఎన్విరాన్మెంట్)పై పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 28 నుండి 19 వరకు వార్షిక పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ ప్రాక్టికల్స్ ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఉత్తీర్ణశాతం పెరగడానికి కృషి చేయాలని అధ్యాపకులను కోరారు. విద్యార్థులు సమయపాలన పాటించాలని కోరారు.

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

- అవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ. జహంగీర్ పిలుపు



నవతెలంగాణ-భువనగిరి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కూలీల, రైతుల, కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వరంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడుదామని అవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి.జహంగీర్ పిలుపు నిచ్చారు. మంగళవారం సుందరయ్య భవన్ భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జహంగీర్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ వ్యవసాయ, సహకార రంగాలను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి పెద్ద కుట్రలు చేస్తుందని విమర్శించారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని, అడవి హక్కుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా వాటికి అనేక తూట్లు పొడుస్తుందన్నారు. మొత్తంగా ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా అనేక తప్పుడు పద్ధతులు అనుసరిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. పెట్రోల్, వంటగ్యాస్‌లపై ట్యాక్స్‌లు తగ్గించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, 2022 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. ఫిబ్రవరి 26న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్ ,సమ్మెను కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు .ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు , రాచకొండ రాములమ్మ జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాస్ చారి , సల్లూరి కుమార్ , కూకుట్ల చొక్కాకుమారి జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య , దొడ్డి బిక్షపతి ,బోయ యాదయ్య , ఎర్ర ఊశయ్య , మెతుకు అంజయ్య , కొండాపురం యాదగిరి, రాపోతు పద్మ , బొల్లెపల్లి కిషన్ ,మానే సాలయ్య పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు రామ్మూర్తి, గిరిధర్, రామారావు, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-గుండాల

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల కాలపరిమితి 2024 జనవరి 31తో పూర్తవుతున్నందున సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మోత్కూరులో పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ అధికారుల వత్తిడితో నిధులు విడుదల చేస్తారనే నమ్మకంతో గ్రామాలలో సర్పంచ్‌లు డబ్బులు వడ్డీలకు తెచ్చి రోడ్లు, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు, పారిశుధ్య నిర్వహణకు ట్రాక్టర్ల లాంటి పలు అభివృద్ధి పనుల కోసం ఖర్చులు పెట్టి బాధలు భరిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం నిధుల విడుదలలో నిర్లక్ష్యం కారణంగా తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక రాష్ట్రంలో దాదాపు 28 మంది సర్పంచ్ లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకాధికారుల పాలన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలను కొనసాగించవలసిన ఆవశ్యకత ఉందని లేదా తక్షణం ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

టైలర్ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

టైలర్ వృత్తి మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్న టైలర్ల సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆలేరు టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి ఖలీల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని వారి నివాసంలో కలసి వినతి పత్రం అందజేశారు. అంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు టైలర్ అసోసియేషన్ సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, టైలర్ అసోసియేషన్ సభ్యులు రాచర్ల నరసింహులు, ఎండి బాబా, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో కాంగ్రెస్‌కు పెరుగుతున్న మద్దతు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మున్సిపాలిటీ కౌన్సిల్‌లో కాంగ్రెస్‌కు మద్దతు పెరుగుతోంది. ఇటీవల బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్యను సొంత పార్టీతో పాటు కాంగ్రెస్, బీజేపీలోని 31 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టడంతో వారు దిగిపోయారు. నూతన చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నుకోవడానికి జిల్లా కలెక్టర్ తేదీని ప్రకటించలేదు. బీఆర్ఎస్ ఆస్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని చూస్తుంది. కాంగ్రెస్ చైర్మెన్ స్థానాన్ని దక్కించుకోవడం కోసం పలు ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకు పోతున్నారు. ప్రస్తుతానికి కాంగ్రెస్‌కు 11, మంది బీజేపీకి 7గురు, బీఆర్ఎస్‌కు 17 మంది ఉన్నారు. మంగళవారం బీఆర్ఎస్‌కు చెందిన జిట్ట వేణు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ 12 కాగా బీఆర్ఎస్ 16 మంది కౌన్సిలర్లు అయ్యారు. నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్లో చేరడానికి లోపాయికారికంగా మంతనాలు జరుపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. బీఆర్ఎస్‌లోనే రెండు గ్రూపులుగా విడిపోయినట్లు సమాచారం. కోఆప్షన్ కింద ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన ఓటును ఎన్రోల్మెంట్ చేసుకుంటే తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. భువనగిరి మున్సిపాలిటీ స్థానాన్ని తిరిగి బీఆర్ఎస్ చేజిక్కించుకుంటుందని మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమ పార్టీకి సంపూర్ణ మద్దతు ఉందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు తమ అభ్యర్థులను ప్రలోభ పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్‌లో చేరిన జిట్టావేణు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మాయిపల్లి గ్రామం 11వ వార్డు కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్ రెడ్డి మంగళవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ కౌన్సిలర్ ఈరపాక నరసింహ నరసింహ, గ్యాస్ చిన్న, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యకు దివీస్ చేస్తున్న కృషి అభినందనీయం



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని చింతలగూడెం, దామెర గ్రామాలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల బాల బాలికలకు మంగళవారం ఉచిత వైద్య శిబిరం దివీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దామెర పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిల ఉపేందర్ జీ మాట్లాడుతూ దివీస్ చేస్తున్న కృషి అటు గ్రామాలకు ఇటు విద్యార్థులకు కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని చెప్పారు. అనంతరం డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. దివీస్ సమకూర్చిన బ్యాగులు పాదరక్షలు భీమిడి ఉపేందర్ జీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతలగూడెం సర్పంచ్ ఏ.రేణుకగణేష్ దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ బాటలో నడవాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- పలు ప్రాంతాల్లో గాంధీ వర్ధంతి కార్యక్రమాలు



భువనగిరిలో..

నవతెలంగాణ-భువనగిరి

జాతిపిత మహాత్మా గాంధీ అహింసా, శాంతి బాటలో నేటి యువత నడవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భువనగిరిలో మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గాంధీ పార్క్ లోడ్ ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి ప్రమోద్ కుమార్, పిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్, సేవాదళ్ నాయకులు పిట్టల బాలరాజ్ బీస్కుంట్ల సత్యనారాయణ, కూర వెంకటేష్, కొత్త నరసింహస్వామి, కౌన్సిలర్లు ఈరపాక నరసింహ పాల్గొన్నారు.

రాజాపేట: మహాత్మా గాంధీ వర్ధంతిని మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వక్తలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి దాచేపల్లి రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆడెపు శ్రీశైలం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, దాచేపల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ఉప్పల రమేష్, రాజేశ్వర్ గుప్తా, ఐరేని నవీన్ కుమార్ , నమిలే కేదారి గౌడ్, పొట్ట బత్తిని వెంకటేష్, శ్రీరాముల ప్రశాంత్, పోచయ్య , కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, గాంధీ నగర్‌లో మహాత్మా గాంధీ విగ్రహాలకు మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో



రాజాపేటలో..

మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్, చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, సీసా కృష్ణ గౌడ్, భరత్ గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్‌లో..

ఆలేరుటౌన్: జాతిపిత మహాత్మ గాంధీ 76 వ వర్ధంతి పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో మంగళవారం మహాత్మా గాంధీ



యాదగిరిగుట్ట రూరల్‌లో..

విగ్రహానికి పలు పార్టీలు, సంఘాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విగ్రహ వ్యవస్థాపకుడు చింత కింది రామానుజం మాజీ సర్పంచ్ చింత కింది మురళి రిటైర్ టీచర్ బాలరాజు సార్ కాచారం పూజారి స్వామి సన్ని మొబైల్ సోమరాజు అంకం ఉపేందర్ భాస్కర్ నివాళులు అర్పించినారు. అనంతరం బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు బాలస్వామి,బింగి రవి,బాకీ ఆనందం, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుండే సంపత్, పత్తి వెంకటేష్, పార్టీ ప్రధాన కార్యదర్శిలు స్వరాజ్ సంతోష్, దయ్యాల సంపత్, గంధమల్ల యాదగిరి, దొంతుల ఎల్లేష్, ఎండి ఫయాజ్, కటకం మల్లేష్, చింతపండు మహేష్, సముద్రాల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. ఆలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపును వీరేశం, పట్టణ అధ్యక్షుడు అయిత వెంకటేష్ , గార్లపాటి శ్రీనివాస్, సిహెచ్ నాగయ్య ,సముద్రాల శ్రీధర్ ,తోట ప్రశాంత్ ,సరాబు సంతోష్ ,పొద్దుటూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సర్పంచుల సమిష్టి కృషి: ఎంపీపీ



నవతెలంగాణ-ఆలేరు టౌన్

గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో సమిష్టిగా ఆయా గ్రామాల సర్పంచ్ల సహకారంతో మండల అభివృద్ధి కొరకు కృషి చేసినట్లు ఎంపీపీ గంధ మల్ల అశోక్ అన్నారు. ఎంపీపీ అధ్యక్షతన ఆలేరు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీఓ ఎంఏ సలీం, కార్యనిర్వాహణాధికారి, ఆర్ వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచులు, రాఘవపురం, బక్క రాంప్రసాద్, తూర్పు గూడెం, వంగాల శ్రీశైలం, పటేల్ గూడెం, ఫులగం పద్మ యాదిరెడ్డి, కొలనుపాక, ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, గుండ్ల గూడెం ఎగ్రెడ్డి మహేందర్ రెడ్డి, శారాజి పేట బండ పద్మ పర్వతాలు, టంగుటూరు, కట్ట సమరసింహారెడ్డి, కంది గడ్డ తండా కేతావత్ సుజాత, మంతపురి, మాధవి, మందానపల్లె, కె పండరి, శర్బనాపురం, సిరిగిరీ అనిత విద్యాసాగర్, గోలనుకొండ, బాకీ లక్ష్మి, ఎంపీటీసీలు ఆరె ప్రశాంత్, బత్తుల నరేందర్ రెడ్డి, బాకీ లక్ష్మి, సెక్రటరీలు జి శశికాంత్, రామకృష్ణ, తిరుమల చారి, సరవార్ నాయక్, కేతావత్ మీనా, జె మహేందర్, ఎం రాహుల్, మల్లేష్, పి స్వప్న, ఎం ఇందిరా, కనకరాజు, జి శ్రీకాంత్ రెడ్డి ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించిన గ్రీన్‌గ్రోవ్ విద్యార్థులు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాల విద్యార్థులు జనవరి 27న బెంగుళూరులో నిర్వహించిన జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు. మంగళవారం గోల్డ్ మెడల్ సాధించిన యు.వెంకటత్రివేణి, ఎం.రుషిత, ఎ.సర్విత్‌లను పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీలు శాలువాలు, మెమోంటోలు అందజేసి అభినందించారు. తైక్వాండో మాస్టర్ శివసాయిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని హాజపూర్ గ్రామంలో మంగళవారం డ్రైనేజి పనులను సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో డ్రైనేజీ పనులు ప్రారంభించామని, గ్రామంలో మురికినీటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ బాలరాజు, పీఏసీఎస్ శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ పుర్ర రాధ, వరలక్ష్మి, నవీన్, శ్రీవర్ధన్ రెడ్డి, యశోద, మాదవి, నర్సింహా,గ్రామ శాఖ తుమ్మల నర్సింహా, అశోక్, రాంరెడ్డి బాపు, సంజీవ రెడ్డి, కుమార్, జగన్నాథం, మహేష్, శ్రీను యాదగిరి, శంకరయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సర్పంచుల సేవలు గుర్తుండిపోతాయి

నవతెలంగాణ-వలిగొండరూరల్

గడిచిన ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి ఎనలేనివని వేములకొండ ఎంపీటీసీ సామ రాంరెడ్డి అన్నారు. తన ఎంపిటిసి పరిధిలోని వేములకొండ, ముద్దాపురం, వెంకటాపురం, గుర్నాథ్ పల్లి నాలుగు గ్రామ పంచాయతీల సర్పంచుల, వార్డు మెంబర్ల పదవీకాలం రేపటితో ముగిస్తున్నందున మంగళవారం అందరిని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బోడ లక్ష్మమ్మ బాలయ్య,పెద్దిరెడ్డి ఉప్పల్ రెడ్డి,కొత్త నర్సింహా,జువ్వి మంజుల సత్తయ్య,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్,ఉపసర్పంచ్ కట్ట సత్తయ్య,ఆయా గ్రామపంచాయతీల వార్డు మెంబర్లు గ్రామ నాయకులు కెసిరెడ్డి జనార్ధన్ రెడ్డి,పులిపలుపుల రాములు, ఎలగందుల అంజయ్య,ఇంజమూరి రామలక్ష్మయ్య, బొద్రబోయిన నర్సింహులు, బత్తుల అచ్చయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-తుర్కపల్లి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం కొండాపురం, వెంకటాపూర్ గ్రామాల్లో సిడిపి నిధుల ద్వారా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ ,ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,మోహన్ బాబు నాయక్ ,సర్పంచు కల్లూరి ప్రభాకర్ రెడ్డి ,డొంకని మల్లేష్ యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ రాజ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు కొనే దుర్వాసులు, దొమ్మాట బాబు, సోమోల్ల వెంకటేష్, బాలు యాదవ్, శ్రీరామ్ మూర్తి, శివరాత్రి జహంగీర్, వల్లపు రమేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల్లో సైనిక శిక్షణ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-బీబీనగర్

రాష్ట్రంలో ఉన్న 30 తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ సైనిక డిగ్రీ కళాశాల లకు ఏడవ ఆర్డీసీ స్పోర్ట్స్ మీట్ జనవరి 26 నుండి 30 వరకు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ నందు క్రీడ పోటీ లు నిర్వహించినారు. సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో బీబీనగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ సైనిక శిక్షణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఖో ఖో, టేబుల్ టెన్నిస్, పోటీలలో ప్రథమ బహుమతి అలాగే చెస్, డిస్క్ స్ త్రో , షార్ట్ పుట్ హై జంప్ పోటీలలో రెండవ బహుమతిని గెలుచుకున్నారు. అంతేకాకుండా ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను అథ్లెటిస్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను లు కూడా కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరితోపాటు అధ్యాపకులకు నిర్వహించిన పోటీలలో కళాశాల కు చెందిన ఇంగ్లీష్ అధ్యాపకురాలు జి ప్రశాంతి 40 మీటర్ల రన్ లో ద్వితీయ బహుమతిని, షాట్ పుట్ లో తృతీయ బహుమతిని సాధించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. పాండురంగ శర్మ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాఖీ చౌహన్, పిడి స్వప్న ,మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఆచార్యులు అంజిరెడ్డి, మద్దిలేటి, శివరాం, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో 14 మందికి జీవిత ఖైదు

నవతెలంగాణ-భువనగిరి

హత్య కేసులో 14 మందికి జీవిత ఖైదు విధిస్తూ భువనగిరి జిల్లా కోర్టు సంచల తీర్పునిచ్చింది. వివరాల ప్రకారం 2019 సంవత్సరంలో ఆరేళ్ళ క్రితం మంత్రాల నెపంతో మోట కొండూరు మండలం దిలావర్‌పూర్‌కు చెందిన యాదగిరిని గ్రామస్తులు కొట్టి చంపారని మృతుని కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. దీంతోఇద్దరు మహిళలతో పాటు మరో పన్నెండు మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. యాదగిరి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సాక్ష్యాధారాలను పోలీసులు కోర్టు ముందు ఉంచారు. దీంతో వారికి భువనగిరి సెషన్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువచ్చింది. నిందితులు లబోదిబోమంటూ ఏడ్చారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని వడపర్తి, భువనగిరి తిమ్మాపురం గ్రామం, వీరవెల్లి, బండ సోమారం, తుక్కాపురం, నమాత్ పల్లి గ్రామాలలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా లబ్దిదారులను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, తిమ్మాపురం సర్పంచ్ పిన్నం లతా రాజు, వీరవెల్లి సర్పంచ్ తంగళ్ళపల్లి కల్పనా శ్రీనివాస చారి, బండ సోమారం సర్పంచ్ నానం పద్మ కృష్ణ గౌడ్, ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, ఎంపీటీసీలు ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, బొక్క కొండల్ రెడ్డి, రాసాల మల్లేష్ యాదవ్, మట్ట పారిజాత శంకర్ బాబు, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగయ్య యాదవ్, చిన్నం శ్రీనివాస్, లక్ష్మయ్య, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, కనుకుంట్ల కొండల్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

'మంత్రి కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలి'



నవతెలంగాణ-చౌటుప్పల్

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పట్ల అసభ్యంగా మాట్లాడారని, దీని పట్ల మంత్రి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, చిన్నం బాలరాజు, బొడిగె ఆనంద్‌గౌడ్, దేశగోని రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

దశరథ మెమోరియల్ టాలెంట్ టెస్టులో శ్రీ సాయి టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

2024 దశరథ మెమోరియల్ అన్యువల్ కాంపిటేషన్ లో హౌసింగ్ బోర్డ్ లో గల శ్రీ సాయి టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు డ్రాయింగ్ కాంపిటీషన్లో బి.నాగేందర్ టెన్త్ క్లాస్, క్విజ్ కాంపిటీషన్లో సాయి చరణ్ రెడ్డి నైన్త్ క్లాస్ సాంసంగ్ టెన్త్ క్లాస్ డి.అశోక్ టెన్త్ క్లాస్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం స్కూల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసాచారి పాల్గొన్నారు.



అంగన్వాడీలో అక్షరభ్యాసం

నవతెలంగాణ- అడవిదేవులపల్లి

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్యలక్ష్మి పథకం భాగంగా మండలం పరిధిలోగల అడవిదేవులపల్లి.3వ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యపరీక్షలకు వెళ్లినటువంటి గర్భిణీలకు ఆరోగ్యలక్ష్మి పథకం భోజనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పేర్ల లింగయ్య,అంగన్వాడీ టీచర్స్ రమాదేవి, శోభ,మాధవి,రేణుక, హెల్పర్స్ మట్టమ్మ, కళావతి,గిరిజ, గర్భిణీలు ,బాలికలు పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్ ఎస్సైగా శివకుమార్

నవతెలంగాణ -నల్గొండ టౌన్



నల్లగొండ రూరల్ ఎస్సైగా జె.శివకుమార్ సోమవారం రాత్రి పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి రాచకొండ కమిషనర్ రేట్‌కు బదిలీ అయ్యారు.నల్లగొండ వన్‌టౌన్ ఎస్సైగా పనిచేసిన శివకుమార్ పనిచేస్తూ రూరల్‌కు బదిలీ అయ్యారు.



ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

- స్కూళ్లకు హాస్టల్‌కు సొంత భవనాలు నిర్మించాలి
- ఎస్ఎఫ్ఐ సమావేశంలో డబ్బికార్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, నూతన గురుకులాలు కస్తూర్బా గాంధీ పాఠశాలలకు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనం నిర్మించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ డబ్బికారి మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు ఆ విధంగా విద్యాధికారుల అడుగులు ముందుకు వేయాలని గత ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీల జీవోను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బకాయిలో ఉన్న 7800 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ టౌన్ కార్యదర్శి నుమన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలి ప్రసన్న దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న వేములపల్లి మండల కార్యదర్శి సంపత్ అడిదేలపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రవణ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని గోరింకలపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాలను ఆర్జెడి మోతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు ఆహారాన్ని ఇష్టంగా తింటున్నారా.. లేదా అని అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలలో స్టాక్ వివరాలను, పిల్లల బరువులను పరిశీలించారు. కేంద్రాలు పరిశుభ్రంగా నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఒకటవ అంగన్వాడి కేంద్రంలో మరుగుదొడ్డి లేక ఇబ్బందులు పడుతున్నట్లు కేంద్రం టీచర్ బొజ్జ జయమ్మ ఆర్జెడి మోతి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సూపర్వైజర్ సునితను మరుగుదొడ్డి నిర్మాణానికి అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారి వెంట బి డబ్ల్యు ఓ పి డి కృష్ణవేణి, ఏ సి డి పి ఓ ఎస్ఎన్పి సెక్షన్ లికిత, సూపర్వైజర్ సునీత, అంగన్వాడి టీచర్లు జయమ్మ, గౌరమ్మ, ఆయాలు పిచ్చమ్మ, అనూష ఉన్నారు.





కుష్టువ్యాధి పట్ల భయాన్ని విడనాడాలి

నవతెలంగాణ-అర్వపల్లి

కుష్టు వ్యాధిపట్ల ప్రతిఒక్కరూ భయాన్ని పూర్తిగా విడనాడాలని సీహెచ్ఓ చరణ్ అన్నారు. మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించి. విద్యార్థినులకు అవ గాహన కల్పించారు. వ్యాధి లక్షణాలు వ్యాధి సోకినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.కేజీబీవీ ఎస్ఓ నాగమ్మ ఏఎన్ఎం జ్యోతి టీచర్స్, ఆశాలు పాల్గొన్నారు.

సర్పంచులు,ఎంపీటీసీలు, ఉపసర్పంచులకు సన్మానం

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని పస్తాల గ్రామ సర్పంచ్ మల్యాల ఈశ్వరమ్మ దంపతులను ఎంపీటీసీ బండగొర్ల నరేష్, ఉపసర్పంచ్ చిత్తలూరి రమేష్, వార్డుసభ్యులను మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. రేపటితో వారి పదవి కాలం ముగిసిపోతున్న సందర్భంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ, సిబ్బంది బుక్క అంజయ్య, గడ్డం ముత్తయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ తరగతి ప్రారంభం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలం, పెంచికల్‌దిన్నె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతి గదిని, స్కూల్ లైబ్రరీని మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్, గ్రామ సర్పంచ్ సుంకర వాణిశ్రీ రామ్మూర్తి, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు ఎల్ల బోయిన ఎల్లబోయిన లింగయ్య సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలకు దాతలైన తక్కిలపాటి. రవీంద్రనాథ్‌ఠాగూర్, మురికినూతల సైదులు, బుర్రి శేఖర్ సహకారంతో డిజిటల్ తరగతిగదిని ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు వల్లంశట్ల లచ్చయ్య, వల్లంశట్ల కోటేశ్వరరావు,మండల నోడల్ ఆఫీసర్ పి సత్యనారాయణరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్‌కుమార్, మాజీ సర్పంచ్ మర్రి నాగేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్ అలవాల శ్రీధర్, ఉపాధ్యాయులు శ్యాంప్రసాద్, వీర్య, ఎం.వెంకన్న, పాఠశాల మాజీ చైర్మెన్ మేకల సావిత్రి, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జంతు సంక్షేమానికి అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జంతు సంక్షేమం కోసం అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే అధికారులకు సూచించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో జంతు హింస నివారణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జంతు సంక్షేమ పక్షోత్సవ కార్యక్రమాలను ఆయన సమీక్షిస్తూ.. జంతు సంక్షేమంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని, పాఠశాల విద్యార్థులకు పక్షం రోజుల కార్యక్రమంలో జంతువుల పట్ల క్రూరత్వ నివారణ అంశాలపై జిల్లా స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని తెలిపారు. జంతు సంరక్షణ కార్యకలాపాలకు సంబంధించిన అవగాహనపై కరపత్రాల ద్వారా, జంతు సంక్షేమ చట్టాలను ప్రోత్సహించేలా సాధారణ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు అవగాహన చర్యలు తీసుకోవాలని, అందుకు గాను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాబిస్ వ్యాధి నివారణ కోసం మున్సిపాలిటీలు, గ్రామాలలో పెంపుడు, వీధికుక్కలకు నిరంతర, సామూహిక టీకాలు వేయడం, "వన్ హెల్త్ అప్రోచ్ ప్రోగ్రాం" కింద వీధి కుక్కల జనాభాను స్థిరీకరించడానికి స్టెరిలైజేషన్ కోసం చర్యలు తీసుకోవాలని తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి తొట్టెలను నీళ్లతో నింపి ఉంచాలని, దెబ్బతిన్న తోట్టెలను వెంటనే మరమ్మతులు చేయించాలని తెలిపారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, అసిస్టెంట్ పోలీసు కమీషనర్ ఎస్.వెంకట్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి జి.రవీందర్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ మహేష్ అగర్వాల్, తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షులు బి.గణేష్, తెలంగాణ యానిమల్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ పి.పావని, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వరరావు, విద్యాశాఖ ఏ.డి. ప్రశాంత్ రెడ్డి, అనిమల్ వెల్ఫేర్ బోర్డుఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హరీష్‌లు పాల్గొన్నారు.



ఇండ్లులేని పేదలకు ఇంటిస్థలం, రుణ సదుపాయం అందించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఇంటి స్థలం లేని పేదలకు 120 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థికసాయం అందించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఈ విషయమై డిప్యూటీ తహసీల్దార్ సుధారాణికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కనీసం ఇంటి స్థలం లేక ఉన్నా కట్టుకునే స్థోమత లేక అనేక మంది పేదలు కాల మెళ్లదీస్తున్నారన్నారు.దరఖాస్తులు స్వీకరించి నెల రోజులు గడుస్తున్నా.. ఇప్పటికి సర్వే చేయలేదన్నారు.వెంటనే దరఖాస్తుల ఆధారంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి పేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి రుణాలు అందించాలని కోరారు. సీతారామాపురం గ్రామంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పూర్తిచేసి పేద ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు దుగ్గి బ్రహ్మం, వ్యవసాయకార్మిక సంఘం మండల అధ్యక్షులు పగిళ్ళ గోపరాజు, నాయకులు పినపురెడ్డి, వెంకటరెడ్డి, వెంగళ్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెల్లంశెట్టి వీరస్వామి, బయ్యా, వీరయ్య, పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.




దాడిచేశారని ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదు

- వారంరోజుల తర్వాత ఎస్పీ ఆఫీస్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-నల్గొండ టౌన్

తనపై కొంతమంది వ్యక్తులు దాడి చేశారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే ఎస్ఐ పట్టించుకోలేదని, వారంరోజులు తిరిగాక విసిగిపోయి ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఓ బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేసిన అనంతరం బాధితుడు వెల్లడించిన వివరాల ప్రకారం... నార్కెట్ పల్లి మండలం తొండ్లాయి గ్రామానికి చెందిన చింత ప్రేమ్ రంజిత్ సునీల్ కుమార్ ఈ నెల 17వ తేదీన శాలీగౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకారం గ్రామంలో ఓ శుభకార్యానికి వెళ్లాడు. అదే రోజు ఉదయం10:30 నార్కెట్ పల్లి మండలం అక్కినేపల్లికి చెందిన మచ్చకోటేష్, కత్తుల పురుశోత్తం, కత్తులు వెంకటయ్య యాదమ్మ, మచ్చ రామలింగమ్మ , శాపల్లి గ్రామానికి చెందిన భాష పాక స్వామి, ఫరోదా గ్రామానికి చెందిన మాగి నర్సమ్మ, చింత ఉమామహేశ్వరిలు తనపై ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడి చేశారు. తీవ్ర గాయాలు కావడంతో వెంటనే 100కి కాల్ చేసి, శాలిగౌరారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. నకిరేకల్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. శాలీగౌరారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే ఎస్ఐ పట్టించుకోలేదని ఆవేదన చెదాడు. తనకు ప్రాణభయం ఉన్నదని, గత పదిరోజులుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా న్యాయం చేయాలేదని అన్నారు. దీంతో పై అధికారి సీఐని కలిసినా న్యాయం జరగకపోవడంతో ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీకి ఫిర్యాదుచేశాడు. తనపై దాడిచేసిన నిందితులను, ఫిర్యాదు చేసినా పట్టించికోని శాలిగౌరారం స్టేషన్ ఇన్చార్జిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశాడు.



సీసీరోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలి

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నవతెలంగాణ -పెద్దవూర

సీసీ రోడ్డుపనులు నాణ్యతతో చేపట్టాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కోమటి కుంట తండాలో 10 లక్షలతో చేపడుతున్న సీసీ,మట్టి రోడ్డును ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డునిధులు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం చేపడుతోందని తెలిపారు. రూ. 10 లక్షలతో తో మంజూరైన కోమటి కుంట తండాలో 130మీటర్ల రోడ్డుకు 5 లక్షలతో సీసీ రోడ్డు పనులు, భాసోని భవితండాలో వ్యవసాయ పొలాలకు కిలోమీటర్ మట్టి రోడ్డుకు 5 లక్షలతో మట్టి రోడ్డుకు ఎమ్మెల్సీ నిధులతోపూర్తిచేయాలని తెలిపారు.రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భావించిన ప్రభుత్వం మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు, సీసీ రోడ్లు మంజూరు చేసిందని అన్నారు.ఈ ఎంపీపి చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, తిరుమల గిరి సాగర్ ఎంపీపీ భగువాన్ నాయక్, ఏఈ రామకృష్ణ, కాంట్రాక్టర్ రామయ్య, జిల్లా నాయకులు రవి నాయక్, సర్పంచులు బాణావత్ శంకర్,నడ్డి లింగయ్యమాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, ఉపసర్పంచ్ చిరంజీవి, నాయకులు రవి నాయక్,ఎల్లయ్య గౌడ్,మోతిలాల్, బిక్కు, హరియ, మకత్ లాల్,గ్రామస్తులు పాల్గొన్నారు.



సందీప్‌రెడ్డి ఘటనపై డీజీపీకి ఫిర్యాదు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్తు చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిపై దాడి ఘటనలో పక్షపాత ధోరణితో దురుసుగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవలసినదిగా బీఆర్ఎస్ పార్టీ పక్షాన డీజీపీకి హైదరాబాదులో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జా దీపిక, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శాసనమండలి సభ్యులు ఎల్ రమణ, మాజీ శాసనసభ సభ్యులు భాస్కర రావు, శానంపూడి సైదిరెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, కోరు కంటి చందర్ పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

- గాంధీ పార్క్‌నందు గాంధీ మ్యూజియం ఏర్పాటు
- వర్థంతి కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మహాత్మా గాంధీ జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తెలియజేస్తానని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.గాంధీ వర్థంతి సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంజీరోడ్డులోని గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కోసం రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా పనిచేసిన సమయంలో పీఎంరోజ్ గార్ యోజన పథకం ద్వారా నేరుగా గ్రామ పంచాయతీకి నిధులు అదేవిధంగా పథకాలు రూపొందించి అమలు చేశారని తెలిపారు. పట్టణంలోని గాంధీపార్క్ నందు మహాత్మాగాంధీ మ్యూజియం ఏర్పాటుతో పాటు, గాంధీ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంజీరోడ్డులోని గాంధీ విగ్రహం దెబ్బతిన్నందున నూతన విగ్రహాన్ని గాంధీ జయంతి అక్టోబర్ 2వ తేదీ లోపు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు రాజా,ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మీలా వంశీ, మహిళా సంఘం అధ్యక్షురాలు గుండా శ్రీదేవి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మీలా వాసుదేవ్, పయిడిమర్రి కేశవులు, దేవరశెట్టి సత్యనారాయణ, బ్రహ్మాండ్లపల్లి మురళి, కలకోట లక్ష్మయ్య, గుండా రమేష్, గుండా శ్రీధర్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



'బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు'



నవతెలంగాణ-చౌటుప్పల్

పది సంవత్సరాలు అధికారంలో ఉండి అధికారం కోల్పోగానే బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని, ఆర్థిక వ్యవస్థను పూర్తిగా విధ్వంసం చేసి అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. బీబీనగర్‌లో సోమవారం మంత్రి వెంకటరెడ్డిపై జిల్లా పరిషత్తు ఛైర్మన్ సందీప్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు వెనక్కు తీసుకొని మంత్రి వెంకటరెడ్డికి సందీప్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు దోర్నాల శ్రీనివాస్, మాదగోని శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం
- రూ.75 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

ప్రజా సంక్షేమం గ్రామాల అభివృద్ధి లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల పరిధిలోని అక్కినపల్లి, చిప్పలపల్లి, చిన్నతుమ్మల గూడెం, తొండ్లైయి, , మాంద్ర, నైబాయి, నార్కట్ పల్లి ఏపీ లింగోటం, కొండపాక గూడెం, గ్రామాల్లో రూ.75 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక పరిస్థితుల కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండుగోని యాదగిరి గౌడ్, పంచాయతీ ఏఈ పాలమోహన్, సర్పంచులు మాదాసు చంద్రశేఖర్, దాసరి రాజు, బింగి కొండయ్య, దొండ సౌమ్య రమేష్, నరేందర్ రెడ్డి, స్రవంతి, మల్లేష్, నూకల శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉంద్రా భాగ్యమ్మ, మాజీ జెడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, నాయకులు బండ సాగర్ రెడ్డి, అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, సట్టు సత్తయ్య , వడ్డే భూపాల్ రెడ్డి, గడ్డం పశుపతి, నడిగోటి శేఖర్, నర్సిరెడ్డి శంకర్ పాశం గోపాల్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



నాయకులు ప్రజలకు సేవ చేయాలి: ఎంపీపీ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ప్రజాప్రతినిధులు ఎన్నికైన తర్వాత ప్రజలకు సేవ చేయాలి తప్ప ప్రతిపక్షముపై విరుచుకోవడం దుందుడుకు చర్యలకు పాల్పడడం సరైనది కాదని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం జడ్పీ చైర్మన్ పై అటవీకంగా విరుచుకోవడం నాయకుల లక్షణాలు కావని హెచ్చరించారు. మంత్రి హెూదాలో ఉన్న కోమటిరెడ్డి సత్ప్రవర్తనతో ఉంటారనుకుంటే అందుకు భిన్నంగా అటవీకంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ పాత వెంకటేశం మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి కందాల భూపాల్ రెడ్డి కోట మల్లారెడ్డి చిట్యాల్ శ్రీనివాస్ సీత వెంకటేశం బత్తుల మాధవి నోముల మాధవరెడ్డి పెద్దల చక్రపాణి మునుకుంట్ల భాను చంద్రం చేరాల నరసింహ గుడిగంటి మల్లేశం టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యగిరి గుట్టకు బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ గుట్టకు బస్సు సౌకర్యం కల్పించాలని మంగళవారం ఆ ప్రాంతవాసులు యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి నుండి వచ్చే భక్తులకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వెంటనే అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి, లింగయ్యయాదవ్, ఆవుల సత్యనారాయణ, జినుకల మల్లేష్, ఆవుల అంజయ్య,పిట్టల సుధాకర్, కసర బోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జనవరి 31, 2024 | www.navatelangana.com

ఉమ్మడి జిల్లా స్థాయి చెస్ పోటీల్లో న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కోదాడరూరల్



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి చెస్‌పోటీల్లో కోదాడ పట్టణంలోని న్యూ విజన్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. కాగా మంగళవారం పాఠశాల డైరెక్టర్ కార్తీక్ విద్యార్థులను అభినందించారు.అండర్ 7 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి, రుత్విక ద్వితీయ బహుమతి వేదశ్రీ,అండర్ 7 బాలుర విభాగంలో వేదాంత్ చౌదరి తృతీయ బహుమతి పొందారు.అండర్ 9 బాలికల విభాగంలో భువన దీప్తి, అనన్య వైభవి బంగారు పతకం పొందారు.అండర్-9 బాలుర విభాగంలో ధనవర్ధన్ బంగారు పతకం సాధించారు.అండర్ 13 బాలుర విభాగంలో వశీకర్, సుషిత్, శ్రీవర్ధన్ గోల్డ్‌మెడల్ లు సాధించారు.వీరితో పాటు మరికొందరు విద్యార్థులు ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు సిల్వర్ మెడల్‌లు సాధించారు.

తిరుమలగిరి ఎస్సైగా సత్యనారాయణ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి నూతన ఎస్ఐగా కే.సత్యనారాయణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ గతంలో పని చేసిన ఎస్ఐ వై. ప్రసాద్ సూర్యాపేటకు బదిలీపై వెళ్లగా నల్గొండ డీఎస్‌బీలో చేస్తున్న కే.సత్య నారాయణను జిల్లా పోలీసు అధికారులు తిరుమలగిరి కి బదిలీ చేశారు.కాగా మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టడంతో పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ తిరు మలగిరి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు తమ సమస్యలు ఏమైనా ఉంటే తమకు నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- రేపటి నుండి ప్రయోగ పరీక్షలు
- జిల్లాలో 104 పరీక్ష కేంద్రాలు
- హాజరుకానున్న 15,583 మంది విద్యార్థులు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నాహాలు ప్రారంభించింది. ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రయోగ పరీక్షలు, ఫిబ్రవరి 28 నుండి మార్చి 15 వరకు థియరీ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రయోగ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్ లు ఇప్పటికే కళాశాలలకు చేరాయి. నల్లగొండ జిల్లాలో ఇంటర్ కళాశాలలు మొత్తం 125 ఉండగా అందులో ప్రభుత్వ కళాశాలలు 13, కేజీబీవీ, మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతిబాపూలే, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, తోపాటు ప్రైవేట్ కళాశాలలు కలిపి 112 ఉన్నాయి. ఈ కళాశాలలకు సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సరం ఒకేషనల్ కోర్సు విద్యార్థులు 1486 మంది ఉండగా, ఇంటర్ సెకండియర్ ఒకేషనల్ కోర్సు విద్యార్థులు 1318 మంది ఉన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ జనరల్ విద్యార్థులు 12,779 మంది మొత్తం 15583 మంది విద్యార్థులు ప్రయోగ పరీక్షకు హాజరుకానున్నారు.

మూడు విడతల్లో పరీక్షలు...

ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి జరగనున్న ప్రయోగ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 104 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.మూడు విడతల్లో పరీక్షలు జరగనుండగా మొదటి స్పెల్ ఫిబ్రవరి 1 నుండి 5వ తేదీ వరకు, రెండవ స్పెల్ ఫిబ్రవరి 6 నుండి 10వ తేదీ వరకు, మూడో స్పెల్ ఫిబ్రవరి 11 నుండి 15వ తేదీ వరకు జరిపేలా షెడ్యూలు జారీ చేశారు.జనరల్ విద్యార్థులకు 83, ఒకేషనల్ విద్యార్థులకు 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూచించిన తేదీలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రయోగ పరీక్షలను నిర్వహించనున్నారు.

16న ఇంగ్లీషు ప్రయోగ పరీక్ష...

ఇంగ్లీషులో భాషా ప్రావీణ్యం పెంపొందించేందుకు ఈసారి ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రయోగ పరీక్షను ఫిబ్రవరి 16వ తేదీన నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 17న ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్, 19న ఎన్విరాన్మెంటల్ పరీక్షలకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తప్పక హాజరు కావాల్సి ఉంది. చదువుతున్న కళాశాలలో జరిగే ఈ పరీక్షలు రాయకపోతే థియారీ పరీక్షల్లో ఉత్తీసులైన అనుఉత్తీర్ణులు గానే పరిగణించబడతారు.

వెల్లువెత్తుతున్న ఆరోపణలు

ఇంటర్ ప్రయోగ పరీక్షలను ఇటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ, అటు ప్రైవేటు జూనియర్ కళాశాలలోను నిర్వహించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.గత సంవత్సరం కూడా ప్రయోగ పరీక్షలను నిర్వహించలేదని సంబంధిత కళాశాలల యాజమాన్యాల నుండి కావలసిన డబ్బులు తీసుకొని ప్రయోగాలను గాలికే వదిలేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. పరీక్షల సమయం వచ్చింది అంటే అధికారులకు పండగేనని దీనికి సంబంధించి ఓ కమిటీలో మెంబర్ గా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ ప్రిన్సిపల్ కీలకంగా వ్యవహరిస్తూ కళాశాలలకు, జిల్లాస్థాయి అధికారికి సమన్వయకర్తగా ఉంటూ అతనే అన్ని విషయాలలో చక్రం తిప్పుతున్నాడని ఆరోపిస్తున్నారు. ప్రతి కళాశాలలో విధిగా ప్రయోగా పరీక్షలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

హై పవర్ కమిటీ ఏర్పాటు

ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి హై పవర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో జిల్లా కలెక్టర్ కన్వీనర్ గా ఉంటారు. జిల్లా ఎస్పీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ ప్రిన్సిపల్, ఎక్స్పర్ట్ ఆధ్యాపకులు సభ్యులుగా ఉంటారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి..
దస్రునాయక్ (డీఐఈఓ నల్లగొండ)

ప్రయోగ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్ల ను పూర్తి చేశాం.హాల్ టికెట్లను కళాశాల ప్రిన్సిపాల్ లాగిన్ లోకి పంపించాం. విద్యార్థులు వాటిని తీసుకుని నిర్ణత తేదీలలో పరీక్షలకు హాజరు కావాలి. పరీక్షలను మూడు స్పెల్ గా నిర్వహిస్తున్నాం. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లను సకాలంలో జారీ చేయాలి. హాల్ టికెట్లు ఇవ్వడం లేదని ఎవరైనాఫిర్యాదు చేస్తే విద్యార్థికి సహాయం చేయడంతో పాటు కళాశాలపై చర్యలు తీసుకుంటాం. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే నన్ను నేరుగా సంప్రదించవచ్చు. ప్రశాంత వాతావరణంలో ప్రయోగ పరీక్షలకు విద్యార్థులు హాజరు కావాలి.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ- కట్టంగూర్



గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో ఎన్ఆర్జీఈఎస్ నిధులు రూ.30 లక్షలతో నిర్మించే నూతన గ్రామ పంచాయితీ భవనానికి, ఇస్మాయిల్పల్లి, ముత్యాలమ్మగూడెం, పరడ, పందెనపల్లి, ఈదులూరు, మునుకుంట్ల, కట్టంగూర్, బొల్లేపల్లి గ్రామాల్లో ఒక్కో గ్రామానికి ఎస్ఓఎఫ్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మిగిలిన 4 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జిల్లా ముత్తిలింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునిత, ఎంపీఓ అధర్వర్వేజ్, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ్మా మాద యాదగిరి, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, ఆయా గ్రామ సర్పంచ్లు చెనగోని సరీష్, బెజవాడ సరోజన సైదులు, గడుసు అనితసుదిర్ రెడ్డి పుట సుజనవెంకటరెడ్డి అయితగోని నారాయణ,నాగలక్ష్మిశీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య.. మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, గడుసు శంకర్రెడ్డి, పెద్ది యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, బూరుగు శ్రీను, ధార భిక్షం, ముక్కాముల శేఖర్, మిట్టపల్లి శివ, రెడ్డిపల్లి మనోహర్, నంద్యాల వెంకట్ రెడ్డి, పెద్దరాములు, చింత వెంకటనర్సయ్య, కుంభం అనిల్రెడ్డి, మర్రి రాజు, కొంపెల్లి యాదయ్య, ఐతగోని నర్సింహ్మా, చింతల రవీందర్‌రెడ్డి, గుండు పరమేష్, చెరుకు సైదులు, ఉపసర్పంచ్లు ఎర్ర వెంకన్న, రాందాసు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది



- ఎమ్మెల్యే జయవీర్

నవతెలంగాణ- త్రిపురారం

కాంగ్రెస్ పార్టీ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే జయవీర్ అన్నారు.మంగళ వారం త్రిపురారం రైతు వేదిక లో 61మంది లబ్ది దారులకు కల్యాణ లక్ష్మి, షాదిముబారాక్ చెక్కులను ఎమ్మెల్సీ కోటి రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అధికారం ఉండగా తెచ్చిన బంగారు తల్లి పథకంను పేరు మార్చి అప్పుడు అధికారం లోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి గా అమలు చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అమలు చేస్తూ ఇంకా ఈ పథకానికి అదనంగా తులం బంగారం ఇచ్చే ఆలోచన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ భారతి, తహసీల్దార్ ప్రమీల, నాయబ్ తహసీల్దార్ సైదులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, అనుముల శ్రీనివాస్ రెడ్డి, చిమట మట్టయ్య, ఎంపీటీసీలు అంబటి రాము, రెవెన్యూ ఆర్ఐ సైదులు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణాన్ని మరింత అభివృద్ధి చేశాం

- ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్

నవతెలంగాణ- నల్గొండటౌన్



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేశామని నల్లగొండ మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మెన్ అబ్బ గొని రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 కోట్లతో నల్లగొండ పట్టణంలోని శివాజీ నగర్, రామగిరి రోడ్డు రోడ్డు విస్తీర్ణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని టూ టౌన్ పరిధిలో 30 లక్షలతో చాపల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన నాన్ వెజ్ మార్కెట్ ను వెజిటేరియన్ మార్కెట్ గా మార్చామని తెలిపారు. 8వ వార్డ్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ నాన్ వెజ్ మార్కెట్ ను వెజిటేరియన్ గా మార్చాలని గత ఎమ్మెల్యేని ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదని జిల్లా మంత్రి పట్టించుకొని వెజిటేరియన్ మార్కెట్ గా మార్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో వీధిలైట్లు వేయడం లేదని వెంటనే లైట్లు వేయాలని, మున్సిపాలిటీలో రిపేర్ లో ఉన్న వాహనాలను బాగు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రవి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జగదీశ్ రెడ్డికి విమర్శించే స్థాయి లేదు

- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని విమర్శించే స్థాయి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డికి లేదని ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగదీష్ రెడ్డి నువ్వు కేసీఆర్ కు మందులో సోడా పోసే నువ్వు కూడా కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించడం సరికాదన్నారు. కేసీఆర్‌కు మందులో సోడా పోసి మంత్రి పదవి తెచ్చుకున్నావని విమర్శించారు. తెలంగాణ పేద ప్రజల కోసం మంత్రి పదవిని తాగ్యం చేసిన నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి పైన చేసిన వ్యాఖ్యలు జగదీష్ రెడ్డి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.భూమికి జానెడు లేని నువ్వు మాట్లాడితే నీకు ప్రజలు, మహిళలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

సమయపాలన పాటించని అధికారులు





నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న చివ్వెంల మండలకేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పని చేసే అధికారులు సమయపాలన పాటించక పోవడం పట్ల వివిధ పనుల కోసం వచ్చే సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారులు,మండల మహిళ సమాఖ్య ఉద్యోగులు, ఉపాధి హామీ శాఖ అధికారులు విధినిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఏమాత్రం సమయపాలన పాటించడం లేదని ఉదయం వారికి ఇష్టమొచ్చినప్పుడు రావడం, మధ్యాహ్నం మూడు గంటలకే విధులకు డుమ్మాకొట్టి ఇళ్లకు వెళ్లిపోతున్నారన్న విమర్శలు బహిరంగంగానే వినవస్తున్నాయి.అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు మండల మహిళా సమైక్య కార్యాలయం, ఉపాధి హామీ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఖాళీ కుర్చీలతో దర్శనం ఇవ్వడం కార్యాలయంలో ఏ ఒక్క అధికారి కూడా లేకపోవడం ఆశ్చర్యం.మండలపరిధిలో ఉన్న వివిధ శాఖకు సంబంధించిన సిబ్బంది ఉదయం 10:30 గంటలకు విధులకు హాజరై సాయంత్రం ఐదు గంటల వరకు కార్యాలయంలో ఉండాలి. అయితే మంగళవారం మాత్రం సాయంత్రం 5గంటలకు కాకముందే మండల మహిళ సమాఖ్య కార్యాలయం, ఉపాధి హామీ కార్యాలయం తాళం వేసి ఉండడం పట్ల పలువురు మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీన్ని బట్టి చూస్తే విధుల నిర్వహణలో సిబ్బంది చిత్తశుద్ధి ఏమేరకు ఉందో అర్థమవుతుంది.ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వివిధ శాఖల సిబ్బంది సమయ పాలన పాటించేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈవిషయమై కలెక్టర్‌ను 'నవతెలంగాణ'ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకిరాలేదు.అనంతరం డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్‌ను ఫోన్‌లో సంప్రదించగా తాను మీటింగ్‌లో ఉన్నానని చెప్పారు.



ఎడమచంద్రారెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

అమరజీవి ఎడమ చంద్రారెడ్డి స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు కోరారు.మంగళవారం ఆ పార్టీ మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో ఎడమ చంద్రారెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారకస్థూపానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతె మండలంలో సీపీఐ(ఎం) బలోపేతం కోసంఎడమ చంద్రారెడ్డిచేసిన కృషి మరవలేనిదన్నారు.మండల వ్యాప్తంగాఅనేక గ్రామాలలో భూ పోరాటాలు, రైతాంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసంపోరాడుతున్న ఆయన్ను కాంగ్రెస్ గూండాలు హత్య చేసి చంపారని తెలిపారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య, జిల్లపల్లి నాగయ్య, సోమగాని మల్లయ్య, కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండలనాయకురాలు జంపాల స్వరాజ్యం, మహిళా సంఘం నాయకురాలు ఎడమ పద్మ,అండెం వెంకటమ్మ నాయకులు గురజాల నాగయ్య తురక నాగమ్మ, దోసపాటి సైదులు, లచ్చుమల్ల సత్యం, గురజాల వసంత, దోసపాటి గణేష్, గురజాల జానమ్మ దోసపాటి పాపమ్మ,దోసపాటి వెంకన్న, బొల్లెద్దు శంకర్ దోసపాటి చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుర్కపల్లి



తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. భారీ క్రేన్ సహాయంతో గజమాల వేసి సన్మానించారు. అనంతరం మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్నారు.ఆ తర్వాత రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రజలు బీర్ల ఐలయ్య ను ఘనంగా సన్మానించారు. అనంతరం ముల్కలపల్లి-సంగ్య తండా మధ్య ఉన్న ప్రమాదకరమైన కెనాల్ మూలమలుపును పరిశీలించారు. సంబంధింత అధికారులకు ఫోన్ చేసి సమస్య వెంటనే పరిష్కరించాలని తెలిపారు. నేషనల్ హైవే ఈఈ, ఆర్అండ్‌బీ ఈఈ, ట్రాఫిక్ ఏసీపీ తో మాట్లాడి భారీ గేట్స్,స్పీడ్ బ్రేకర్స్ వేసి ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. యువకుడి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉపాధి హామీకి బడ్జెట్లో నిధులు పెంచాలి

- పట్టణ ప్రాంతాలకు విస్తరించాలి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్



ఉపాధి హామీకి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ కోరారు. మంగళవారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్గొండ మండల తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఉపాధి హామీని నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. పని ప్రదేశాల్లో రెండుసార్లు ఫోటోలు పంపాలని బ్యాంక్ అకౌంట్ జాబ్ కార్డు లకు ఆధార్ లింకు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పనికి వెళ్లినప్పటికీ సాంకేతిక కారణాలతో హాజరు పడక వేతనాలు రాక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కట్ట అంజయ్య, కార్యదర్శి గోలి నరసింహ, పట్టణ అధ్యక్షులు రుద్రాక్ష యాదయ్య, పట్టణ ఉపాధ్యక్షులు తెలకలపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పనస చంద్రయ్య,గుండె కవిత ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

1న జాబ్ మేళా

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఇజ్రాయిల్ దేశంలో నిర్మాణ కార్మికులు, షటరింగ్ కార్పెంటర్లు, సిరామిక్ టైలింగ్, ప్లాస్టరింగ్, ఐరన్ బెండింగ్, పనులలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఫిబ్రవరి 1న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఐటిఐ క్యాంపస్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎస్. పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాసై, మూడు సంవత్సరాల అనుభవం కలిగి 21 నుండి 45 సంవత్సరాల లోపు వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9985483931ను సంప్రదించాలని తెలిపారు.



మృతి చెందిన డాక్టర్లకు సంతాపం

- వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తాం
- ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు అనితారాణి

నవతెలంగాణ- నల్గొండ టౌన్

నేషనల్ ఐఎంఏ ఢిల్లీ పిలుపుమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో కోవిడ్ సమయంలో సేవలందిస్తూ మృతి చెందిన డాక్టర్ అభిషేక్ రాజ్ కుటుంబాన్ని వారి పిల్లలను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నీలగిరి ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనిత రాణి మాట్లాడుతూ మృతిని కుటుంబానికి నీలగిరి ఐఎంఏ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని, వైద్య పరంగా ఏదైనా అవసరం ఉన్నట్లయితే తమను సంప్రదించాలని కోరారు. దేశవ్యాప్తంగా కోవిడ్ సమయంలో డాక్టర్లు, నర్సులు,పారామెడికల్ సిబ్బంది,అనేక సేవలందించి, వారి ప్రాణాలను ప్రణంగా పెట్టి కోవిడ్ తో బాధపడుతున్న పేషెంట్స్ కు ప్రాణాలు పోశారని తెలిపారు. కోవిడి సమయంలో మరణించిన మెడికల్ సిబ్బంది మొత్తానికి ఆత్మకు శాంతి కలగాలని అలాగే వాళ్ళ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ఏవి శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లారావు, నీలగిరి ఐఎంఏ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ పి వి ఎస్ మూర్తి, నీలగిరి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ చెల్లింపుకు గడువు పెంచాలి

- మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్

నవతెలంగాణ -మిర్యాలగూడ



కష్టం బిల్లింగ్ రైస్ చెల్లింపుకు గడువు పెంచాలని మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ కోరారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో 70 రైస్ మిల్లులకు గత యాసంగి సీజన్ ధాన్యం ఇవ్వగా 1.35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు సుమారు 80 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వా నికి చెల్లించామని తెలిపారు. మిగిలిన బియ్యం చెల్లింపుకు కూడా మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని మరికొంత గడువు పెంచితే 100% చెల్లింపు చేస్తామని చెప్పారు. గత వానకాలం సీజన్ కు సంబంధించిన కష్టం మిల్లింగ్ రైసు 100% పూర్తి చేశామని తెలిపారు. మిల్లుల వద్ద ఉన్న కష్టం బిల్డింగ్ బియ్యాన్ని టెండర్ వేసిన కొనేందుకు మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ధాన్యాన్ని మిల్లింగ్ చేసినందుకు గాను ప్రభుత్వం నుండి జిల్లా వ్యాప్తంగా సుమారు 250 కోట్లు బకాయిలు రావాల్సి ఉందని, మిర్యాలగూడ రైస్ మిల్లులకు సుమారు 70 కోట్లు బకాయిలు రావాల్సి ఉందని తెలిపారు. ఈ వానకాలంకి సంబంధించిన కష్టం మిల్లింగ్ రైస్ 30 వేల మెట్రిక్ టన్నులు 15 మిల్లులకు అప్పజెప్పారని ప్రభుత్వ అనుమతి రాగానే బియ్యం పొక్యుర్మెంట్ చేస్తామని తెలిపారు. గత యాసంగి సిఎంఆర్ చెల్లింపుకు మరికొంత గడువు ఇవ్వాలని కోరారు.

నర్సింగ్ ఉద్యోగానికి ఎంపికైన కృష్ణవేణి



నవ తెలంగాణ-అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూర్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బాలెంల కృష్ణవేణి నర్సింగ్ ఉద్యోగానికి ఎంపికైనది. బాలెంల కృష్ణవేణి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాదులో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ నర్సింగ్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకొని తన కుటుంబ సభ్యుల సహకారంతో కష్టపడి చదువుకొని పేదింటి బిడ్డనైన నేను నర్సింగ్ ఉద్యోగానికి ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

కేసీఆర్, కేటీఆర్ ఆస్తులపై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల అస్తులపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ చేపట్టాలని ఆలేరు మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో అమరవీరుల రక్తం తాగి, కేసీఆర్ తెలంగాణ ప్రజలను దోచుకున్నారని మోత్కుపల్లి ఆరోపించారు. కెసిఆర్ బయటికి వచ్చే పరిస్థితి లేదని, త్యాగాలు చేసి అలసిపోయినట్లు కేటీఆర్ మాట్లాడుతున్నాడని ఎద్దేవ చేశారు. దళిత బంధు పథకంలో ఆ పార్టీ ఎమ్మెల్యే లే సగం డబ్బులు తిన్నారని ఆరోపించారు. సోనియా ఇచ్చిన తెలంగాణను నేనే తెచ్చానని కేసీఆర్ డబ్బా కొట్టుకుంటున్నాడన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ ఓటమి తప్పదని జోస్యం చెప్పారు.

బీవీహెచ్‌పీఎస్ పట్టణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి పట్టణ అధ్యక్షులుగా జిల్లాకేంద్రానికి చెందిన కుర్రి నాగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం జిల్లాకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పట్టణ,మండల నూతన కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కుల ఆత్మగౌరవం అనేది రాజ్యాధికారంలో భాగస్వామ్యమేనని తెలిపారు.అదే లక్ష్యంతో సంఘం సభ్యులంతా తన పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.వాటిని సాధించాలంటే సంఘం బలోపేతానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జరిగిన ఏకగ్రీవ ఎన్నికల్లో కుసుమవారిగూడెం గ్రామానికి చెందిన కుర్రి నాగయ్యను పట్టణ అధ్యక్షులుగా ప్రకటించడంతో పాటు పట్టణ,సూర్యాపేట మండలం కమిటీని ఎన్నుకున్నారు.వారిలో పట్టణ ఉపాధ్యక్షులుగా నాగవెల్లి కరుణాకర్,మండల అధ్యక్షునిగా కోసూరి సాయికుమార్, ఉపాధ్యక్షులుగా నాగవెల్లి కరుణాకర్ లను నియమిస్తున్నట్లు తెలిపి వారికి నియామకపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య,ఆత్మకూర్(ఎస్)మండల అధ్యక్షులు గోగుల శేఖర్ ఒడ్డి, జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్,కొండ సైదులు,జాటోత్ భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

నేడు మారోజు వీరన్న జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-అర్వపల్లి

నేడు తిరుమలగిరిలో తెలంగాణ మలిదశ ఉద్యమ స్థాపికుడు మారోజు వీరన్న 62వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జి ఈదురు వీరపాపన్న కోరారు.ఆపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.తిరుమలగిరి మండలంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగే ఈ కార్యక్రమానికి కవులు,కళాకారులు,మేధావులు, అభ్యుదయవాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మారోజు పాండు,మారోజు సృజన, గుగ్గిల్ల వేణు, పూసోజు సోమాచారి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలకేంద్రంలో గాంధీజీ వర్ధంతి నిర్వహించారు.లింగగిరి జెడ్పీహెచ్ఎస్‌లో కుష్టువ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సన మాట్లాడుతూ కుష్టువ్యాధి మైక్రో బాక్టీరియం లెప్రసీ ద్వారా సంక్రమించే సాధారణ వ్యాధి అన్నారు.ఈ వ్యాధి వంశపారపర్యం కాదని శాపం, పాపం అంతకన్నా కాదని తెలిపారు.చర్మంపై ఎర్రని గోధుమరంగు స్పర్శ లేని మచ్చలు ఉన్న వెంటనే సమీప ఆరోగ్యకేంద్రాన్ని సంప్రదించినట్లయితే బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని నయం చేయడంతో పాటు అంగవైకల్యాన్ని కూడా అరికట్టవచ్చునని తెలిపారు.కుష్టువ్యాధి నిర్ధారణ,మందులు, అన్ని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నూర్జహాన్‌భేగం, సీహెచ్ పద్మ, హెచ్ఎం శ్రీనివాస్, ఇందిరాల రామకృష్ణ, అలివేలు మంగ, ఆశా కార్యకర్తలు, స్వరూప, ముబారక్ పాల్గొన్నారు.

నీరుగారుతున్న సహకార సంఘాలు

నవతెలంగాణ-చిలుకూరు

ఎంతో పేరు ప్రతిష్టలతో గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణం చేసుకున్న సహకార సంఘాలు రోజురోజుకు నీరుగారి పోతున్నాయి.ంతో ఆశతో సహకార సంఘాలలో చేరిన రైతులు మాత్రం రోజురోజుకు సహనం కోల్పోతున్నారు.వగ్రామీణ ప్రాంతాలలో నిర్మాణం చేసుకున్న సహకార సంఘాల వలన గ్రామీణ ప్రాంతాలలో ఉండే రైతులకు అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉంటాయనే ఉద్దేశంతో నిర్మాణం చేసుకొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉన్న సహకార సంఘాలు నేడు దిగువ స్థాయికి చేరడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలో వ్యవసాయశాఖ లెక్కల ప్రకారం ఎరువుల షాపులు17, పురుగు మందులషాపులు 29 ఉన్నాయి. ఇవి కాకుండా లైసెన్సు లేని షాపులు 4 లేదా 5 నడుస్తున్నాయని సమాచారం.ఒక్కో సహకార సంఘాలలో అర్హత కలిగిన రైతు సభ్యత్వాల కంటే అర్హతలేని రైతుల సభ్యత్వాలు 1000 నుండి 1500 వరకు ఉన్నట్టు సమాచారం.జిల్లాస్థాయిలో నిల్వ ఉంచిన ఎరువులను సంఘాలకు విక్రయిస్తూ నూతన ఎరువులను ప్రయివేట్ డీలర్లకు విక్రయిస్తున్న పరిస్థితి ఉంది.నూతనంగా కేంద్ర ప్రభుత్వం యూరియా బస్తాపై ప్రధాని మోడీ బొమ్మను ముద్రించి పంపిణీ చేసేవి నూతన ఎరువులుగా కొనసాగుతున్నాయి .వీటిని ప్రైవేటు డీలర్లకు పంపిస్తూ సహకారసంఘాలకు నిల్వ చేసిన యూరియాను పంపించడం వల్ల అందులో దుమ్ము,మట్టితో కూడిన నాణ్యతలేని నరేంద్రమోడీ బొమ్మలేని యూరియాను సరఫరా చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘాలలో యూరియా కట్ట రూ.266 విక్రయిస్తుండగా ప్రయివేట్ డీలర్లు మాత్రం రూ.366గా విక్రయిస్తున్నారు ఇలా ఒక కట్టపై దళారులు రూ.100 లాభంతో చలామణి అవుతూ నాణ్యమైన యూరియా అని చెప్పుకుంటున్నారు.సంఘాలలో కొన్న యూరియా పంట పొలాలకు సరిగా పనిచేయకపోవడం వలన నష్టపోతున్నామని దళారుల వద్ద ఉన్న యూరియా పంట పొలాలకు బాగా పనిచేస్తున్నాయన్న విమర్శలు బహిరంగంగానే వినవస్తున్నాయి.రైతులు కొన్ని సందర్భాలలో సహకార సంఘాలకు వెళ్లి యూరియా దుక్కి మందు ఎరువులను అడగగా స్టాక్ లేదని అధికారులు చెబుతున్న పరిస్థితి ఉంది. అదే ఎరువులను సహకార సంఘాలలో ఉన్న డైరెక్టర్లు వారి వారి బంధువులకు విక్రయిస్తున్నట్టు సమాచారం.

జెడ్పీచైర్మెన్‌కి మంత్రి కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్
నవతెలంగాణ-దేవరకొండ



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన భువనగిరి జెడ్పీచైర్మెన్ సందీప్ రెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రవర్తించిన తీరు సరైంది కాదని ,వెంటనే మంత్రి జెడ్పీ చైర్మెన్ సందీప్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే ,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై హామీల అమలుకు ఒత్తిడి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. రుణమాఫీ అడిగితే ఓపికతో సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం సహనం కోల్పోయినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఆరు గ్యారంటేలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నాలుగు వందలకు పైగా అమలు కానీ హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఏమీ చేయలేక పోతుందన్నారు. హామీల గురించి ప్రశ్నించిన కేబినెట్ ర్యాంకు నాయకుడు సందీప్ రెడ్డి పై జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రవర్తించిన తీరు సరి కాదన్నారు. ప్రతి పక్ష ప్రజాప్రతినిధులు పై దాడిని ఖండిస్తున్నామన్నారు. సందీప్ రెడ్డికి అరవై లక్షల సభ్యత్వం కలిగిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అండగా వున్నారని పేర్కొన్నారు. సందీప్ రెడ్డి గురించి మంత్రి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,హన్మంత్ వెంకటేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, పిఏ సి ఎస్ చైర్మన్లు ముక్కమల్ల బాలయ్య వెల్లుగురి వల్లపు రెడ్డి,తుం నాగార్జున్ రెడ్డి,బిఆర్ఎస్ మండలాల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి ,దొంతం చంద్రశేఖర్ రెడ్డి,లోకసాని తీర్పతయ్య,రమావత్ డస్రు,దొందేటి మల్లా రెడ్డి,కేసాని లింగా రెడ్డి,మేకల శ్రీనివాస్ యాదవ్,గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,గోపిడి కిష్టారెడ్డి,రమావత్ మోహన్ కృష్ణ,తోటకురి పరమేష్,ఉజ్జిని నరేందర్ రావు,రమావత్ రమేష్,అరేకంటి రాములు,మాధవరం జనార్ధన్ రావు,కేతావత్ శంకర్ నాయక్,గోసుల అనంతగిరి,జర్పుల లోక్య నాయక్,బొడ్డుపల్లి కృష్ణ,గాజుల రాజేష్,బొల్లు రామకృష్ణ, పొట్ట మధు,తదితరులు తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల కేంద్రంలో మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ సీనియర్ నాయకుడు మర్రి భగవంతు రెడ్డి,జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్, బొబ్బిలి నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ హేమంత్ రెడ్డి, సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్,యంజాల కళ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పైలెట్ రాజేష్, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఈశ్వర్,కుమార్, బాబు, గోపికృష్ణ, శ్రవణ్, జెమిల్, ఉపేంద్రర్, అలిమ్, నాగరాజు, నరసింహ, రవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా రగ్బి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బీబీనగర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి రగ్బి క్రీడోత్సవాల కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రేగు బాల నరసయ్య, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా సెక్రెటరీ ఆకుల శ్రీనివాస్, పి ఈ టి లు మంగళగిరి, నరేష్, బర్మ మనోహన్, సుంచు బాలేష్, సుంచు వినోద్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలగని వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకొని, దాడుల సంప్రదాయాన్ని వీడనాడాలని అన్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టండి అని అహంకారంతో రైతులను అవమానిచ్చినట్టు మాట్లాడడం కోమటిరెడ్డికి తగదని తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, సింగల్ విండో చైర్మన్ బాల నరసయ్య, నాయకులు, మచ్చ శ్రీనివాస్ గౌడ్, చంద్రమౌళి,నవీన్ గౌడ్, నరసింహ, ఆంజనేయులు, భరత్, మల్లేశ్, మహేష్, రమేష్, సురేందర్ రెడ్డి, రాజు యాదవ్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

'గాంధీజీ జీవితం అందరికీ ఆదర్శనీయం'



నవతెలంగాణ-అర్వపల్లి

భారతదేశానికే మహాత్ముడు మహాత్మాగాంధీ అని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు.మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకను పురస్కరించుకొని ఎంపీడీఓ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.మహాత్ముడు అనుసరించిన మార్గం అందరికీ నేటికి ఆదర్శమైన నిలిచిందని, ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేష్. ఎంపీఓ సందీప్‌కుమార్. జూనియర్ అసిస్టెంట్ నవీన్,సీఓ సుధీర్‌రెడ్డి, ఏపీఎం మల్లేశ్, ఈసీ నగేశ్, టీఏలు దీపిక, నాగమణి, కంప్యూటర్ ఆపరేటర్లు సంతోష,రేణుక, నవీన్ పాల్గొన్నారు.

మునగాల: మండలకేంద్రంలో వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 76వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకటగురుమూర్తి పలువురు సంఘం పెద్దలు గాంధీజీ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మణికంఠకుమార్, ప్రసాద్, శ్రీనివాసరావు,మంగేష్ కిషోర్,పాల్గొన్నారు.

సూర్యాపేట: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం 2 నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి,వైస్‌చైర్మెన్ పుట్టకిషోర్,శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,కౌన్సిలర్లు తాహేర్ పాషా,భరత్ మహాజన్,ఆకుల కవిత లవకుశ,మడిపల్లి విక్రమ్,కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్,స్వరూపరాణి బత్తుల జానీ ,మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడుచర్ల : లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రాథమిక పాఠశాల యందు మహాత్మా గాంధీ విగ్రహానికి కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మెన్ బట్టుమధు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వాధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, కార్యదర్శి జిలకర రామస్వామి, క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ, కర్రీ సూర్యనారాయణరెడ్డి, క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాధ్, ఎం.సైదులు, ఆర్.శౌరి, రాచకొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ వనితా క్లబ్ ప్రతినిధులైన శ్రీలత,గజ్జల కోటేశ్వరరావు, పోతుగంటి సత్యనారాయణ, ఊట్కూర్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ :జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు అన్నారు.పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి క్లబ్ సభ్యులతో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ చిత్తలూరి భాస్కర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్ సి చల్లా లక్ష్మీ నరసయ్య,డిఐ జగిని ప్రసాద్, డీఐ వంగవీటి లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మిళిత సమాజ మార్గదర్శి మహాత్మా గాంధీ



• ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

సమ్మిళిత సమాజ మార్గదర్శి మహాత్మా గాంధీ అని ఎంజి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి. పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మునికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సముపార్జనలో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించడం, వారి స్ఫూర్తిగా ముందుకు సాగడం దేశానికి శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అనువాల రవి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె అరుణప్రియ, డా మారం వెంకటరమణారెడ్డి, డా జ్యోతి, డా వై ప్రశాంతి, డా పండరయ్య, డాక్టర్ ఒగ్గు సైదులు, డా నీలకంఠం శేఖర్, డా స్వప్న, తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు మహాత్మునికి నివాళులు అర్పించారు.

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మోహన్ దస్ కరంచంద్ గాంధీ(మహాత్మా గాంధీ) వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి ఎంపీడీవో జి యాదగిరి గౌడ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు ప్రదీప్ కుమార్ ఎం పి ఓ సత్యనారాయణ కార్యాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : భారత దేశ స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల జ్ఞాపకార్థం మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ హనుమంత రావు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని , వారి త్యాగ ఫలితమే నేడు మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ జీవిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు విఠల్ రెడ్డి, లక్ష్మి నారాయణ, ఏఓ శ్రీనివాసులు, సిఐలు సూర్య నాయక్,శ్రీను,ఆర్ఐలు సంతోష్, నరేష్, ఆర్ఎస్ఐలు కళ్యాణ్,రాజీవ్,నాగరాజు,శ్రావణి,మమత, డీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వేచ్ఛ,స్వాతంత్ర్యం అందించిన ఘనత మహాత్మా గాంధీకే దక్కుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఏఐసిఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ రేకల భద్రాద్రి అన్నారు.జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నల్గొండ పట్టణంలోని ఎఫ్‌సిఐ కాలనీలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కట్ట మోజేష్, రాజేశ్వరి,నిషి, శ్రీవాణి, జై చంద్రరావు, జనార్దన్, వసంత కుమార్, యోహాను, ఇసాక్, విజయ్ కుమార్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని ఆశయాల సాధనలో ఆర్యవైశ్యులంతా ముందుండాలని, అది మన అందరి బాధ్యత అన్నారు మున్సిపల్ కౌన్సిలర్ యామా కవిత దయాకర్ అన్నారు. మంగళవారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి యామా దయాకర్, అదనపు ప్రధాన కార్యదర్శి లక్ష్మీశెట్టి శ్రీనివాస్, నాయకులు బండారు వెంకటేశ్వర్లు, కోటగిరి రామకృష్ణ, విరెల్లి సతీష్ కుమార్, కాసం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడిచి ఆయన ఆశయాలను సాధించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు కోరారు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మన విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిమర్రి నరసింహారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీ , భారత దేశ స్వాతంత్రం పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బసవయ్య గౌడ్ ,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సుబ్బయ్య, ఓబిసి సెల్ పట్టణ అధ్యక్షులు జానపాటి రవి ,ఐఎన్‌టిసి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కుక్కల సురేష్, పోలిశెట్టి అజయ్, మండల కాంగ్రెస్ నాయకులు బొంగరాల కిరణ్, కుర్ర వెంకన్న, పాతలోతు బాబురావు నాయక్ పాల్గొన్నారు.

దేవరకొండ : వాసవి క్లబ్ ,వనిత క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ బజార్ లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ బజార్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి, మహాలక్ష్మి వయోవృద్ధ ఆశ్రమంలో వృద్ధ మహిళలని శాల్వలతో సత్కరించి, వారికి పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొనుకునూరి విజయ, వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ కార్యదర్శులు అతుకురి ఆంజనేయులు,మంచి కంటి పద్మ, కోశాధికారులు కుంచకూరి శిరీష, కండెసత్యం, 104 ఏ డిస్ట్రిక్ట్ వాసవి క్లబ్ ఇంచార్జ్ లకుమారపు మల్లయ్య ,సుకన్య ,జోన్ ఛైర్మన్లు ఆలంపల్లి పద్మ ,నీలా సంజీవ కుమార్, గోవిందు కొండయ్య, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ నాగవల్లి మధు, జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుట్టల వెంకన్న , గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న రైతు సంఘం మండల అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ, మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చల్లబట్ల శ్రీనివాస్ రెడ్డి, అమిరెడ్డి రాంరెడ్డి, రేగట్టె నారాయణరెడ్డి, పుట్టల జానయ్య, పుట్టల గురువయ్య,బొంగర్ల తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మమతా నర్సింగ్ హోమ్, వీరబ్రహ్మ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.డి రియాజ్ ఖాన్ , యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , మామిడికాయల నాగయ్య , చెనగోని రాజశేఖర్ గౌడ్, క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, డిస్ట్రిక్ కమిటీ చైర్మన్ లు బొల్లం శోభ కృష్ణమూర్తి, నెమరుగొమ్ముల రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి అందెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరకాంతం నారాయణరెడ్డి, సోమ రమేష్, రేపాల సతీష్, శివకోటి ఆంజనేయులు గుప్త, మాజీ శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్, గీతా మందిరం అధ్యక్షుడు పబ్బతి వెంకన్న, దేవరశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.



చింతపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, కుర్మేడ్ గ్రామంలో మంగళవారం గాంధీ వర్ధంతని నిర్వహించారు. రాటకొండ గణేష్ జ్ఞాపకార్థంగా నిర్మించిన న్యూట్రిషన్ పార్కులో సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం,మాజీ సర్పంచులు కురుమేటి బజార్,నాదిరి రమేష్,గౌని జంగయ్య,ఉప సర్పంచ్ పెంటమల్ల యాదయ్య,వార్ నెంబర్స్ పోలమోని అయోధ్యకొండ్రెడ్డి రాములు,చిలువేరు జంగయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మేటి అభిలాష్, ఉపాధ్యక్షులు అధ్యక్షులు గజ్జ అనిల్,గ్రామ పెద్దలు చిన్న రాములు,కురుమేటి రామకృష్ణ,బుర్రి యాదయ్య, ముద్దం శేఖర్,కురుమేటి శ్రీను,షఫీ,తెరటిపల్లి శేఖర్,నాదరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూస్తా

• ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ- పెద్ద అడిశర్లపల్లి

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.మంగళ వారం ఆయన పార్టీ కార్యాలయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మండలంలోని అంగడిపేట గ్రామానికి చెందిన దండుగుల సైదులు కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా కింద మంజూరైన రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటమని, అతని కుమార్తె చదువు కోసం రూ.50వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోడియ నాయక్,కార్యనిర్వహణ అధ్యక్షుడు నేర్మటి సతీష్ రెడ్డి,నాయకులు వంగాల వెంకటరెడ్డి,పులి కుశలయ్య, బొల్లు సత్యనారాయణ,అక్బర్, విడియాల రామయ్య ,పాండు నాయక్ ,చిరంజీవి, సతీష్ కుమార్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో పోటీతత్వం ఉండాలి

• ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థులలో పోటీతత్వం పెరగాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్వీవి ప్రసాద్ అధ్యక్షతన టాలెంట్ పరీక్షల విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు అన్ని రంగాలలో ప్రగతిని సాధించాలని కోరారు.ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అరవింద శర్మ మెమోరియల్ బెస్ట్ స్కూల్ అవార్డు జడ్పీహెచ్ఎస్ నందిపాడు ఎంపికైనట్లు తెలిపారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. గణేష్ పదివేల రూపాయల విలువైన స్పోర్ట్స్ మెటీరియల్స్ సంస్థ ద్వారా అందించారు.ఈ ఫౌండేషన్ లాభాపేక్షలేని సంస్థగా విద్యార్థులకు వార్షిక పోటీలు నిర్వహిస్తున్నదని 2016-17 నుండి స్కాలర్షిప్ అవార్డులను అందజేస్తుందని నిర్వాహకులైన సంస్థ అధ్యక్షులు ఎస్వీవి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కె. సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మండలం విద్యాధికారి బాలు నాయక్, కౌన్సిలర్ రవి నాయక్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంస్థ సభ్యులు బాలునాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ -వేములపల్లి

ఉమ్మడి నల్గొండ జిల్లాలోసాగు, తాగునీటి కోసం ఎస్ఈ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి పాల్వాయి రామ్ రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న మంత్రులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం నీటి విడుదలకు సిద్ధమయ్యారని ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతుల ప్రయోజనాలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే నల్గొండ జిల్లాలో ఆయకట్టు పరిధిలో ఉన్న పంట పొలాలు చేతికి అందె దశలో ఉన్నాయన్నారు. చెరువులు ఎండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయాయన్నారు . వేల రూపాయలు పెట్టుబడి పెట్టి చేతికందే దశలో ఉన్న పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఖసాగు ,తాగునీటి విడుదల కోసం ఫిబ్రవరి 2న ఎస్సీ కార్యాలయం ముట్టడి చేపడుతున్నట్లు రైతులంతా కలిసి హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కోడి రెక్క వెంకన్న, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను విమర్శించే అర్హత కేటీఆర్‌కి లేదు

కేతేపల్లి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత కేటీఆర్ కు లేదని టీపీసీసీ ముస్లిం మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి. యూసుఫ్ జానీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి దిగజారిన మాటలతో ఢిల్లీ మేనేజ్మెంట్ కోటాలో సీఎం సీటుని కొన్నాడని అనటం హాస్యస్పదమైన విషయమని పేర్కొన్నారు. కేటీఆర్ తాను ముఖ్యమంత్రి కాలేదని అక్కసుతో నోటికి వచ్చిన కావు కూతలు కూస్తున్నాడు అని చెప్పారు.అదే విధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కూడా అనని మాటలు అన్నట్టుగా చిత్రీకరిస్తున్నాడని పేర్కొన్నారు.

బోర్డు నిబంధనల మేరకు విధులను కేటాయించాలి

దేవరకొండ: రానున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ థియరీ పరీక్షల నిర్వహణలో ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు అధ్యాపకులకు పరీక్ష విధులను కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వ గజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్-475 రాష్ట్ర కార్యదర్శి బత్తుల సాయిలు ,ఈ టూరు రజనీకాంత్ కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర మరియు బాలికల జూనియర్ కళాశాలలో టీజీజీఎల్ఏ-475 క్యాలెండర్ ను ఆయా కళాశాల ప్రిన్సిపాల్ జి .మల్లయ్య ,జి .సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి పూర్ణచందర్ ,జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్, శ్రీధర్, జయ ప్రకాష్, రమాదేవి, సుచరిత ,నవత, నరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టెస్సా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ ఏకనామికల్ స్టాటిస్టిక్స్ సబార్డినెట్ ఎంప్లాయ్ అసోసియేషన్ (టెస్సా) డైరీ, క్యాలండర్‌ను మంగళవారం సీపీఓ వెంకటేశ్వర్లు, టెస్సా అధ్యక్ష, కార్యదర్శులు కిషన్, అశోక్‌బాబులతో కలిసి ఆదనవు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్దే లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీ కిషన్, నరేందర్, కోటేశ్వర రావు, బాలాజీ, బి.లింగయ్య, రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి, రాధా, రేఖ తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

నవతెలంగాణ-గుండాల

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోలికొస్తే జగదీశ్వర్ రెడ్డి ఉనికి లేకుండా చేస్తామంటు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొర్న నరేష్ నాయకులు బండారి వెంకటేష్, పొన్నగాని నారాయణ, కేమిడి రవికుమార్, అన్నెపర్తి యాదగిరి, చిందం ప్రకాష్, ఎండీ సిరాజ్, లింగాల అనిల్, అశోక్, రమేష్ పాల్గొన్నారు.

రచయితల సంఘం జిల్లా కన్వీనర్‌గా తలారి గణేష్

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ సామాజిక రచయితల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ గా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన యువ జర్నలిస్ట్, రచయిత తలారి గణేష్ ను నియమిస్తూ తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడీ సతీష్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సమాజానికి దిక్సూచి రచయితలేనని, సామాజిక అంశాలపై రచయితలు దృష్టి పెట్టి సంచలనాత్మక అంశాలను రాసి పాటకుల హృదయాలలో స్థానం సంపాదించుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సతీష్ రెడ్డికి గణేష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగడపల్లిలో ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు భార్గవి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కోశాధికారి దుబ్బాక యాదయ్య పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరాములు నర్సింగరావు మోట్ సత్తయ్య వెంకటయ్య రవికుమార్ రాజేంద్రప్రసాద్ నర్సింహా వెంకటేశ్వర రావు రమాదేవి మంగమ్మ శ్వేత, రాధిక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరంజీవిని సన్మానించిన మల్లగారి శ్రీనివాస్

నవతెలంగాణ-బీబీనగర్

గణతంత్ర దినోత్సవ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని అత్యుతమ పురస్కారమైన పద్మవిభూషణ్ అవార్డును మెగాస్టార్ చిరంజీవికి ప్రకటించి జనవరి 26న రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ హైదరాబాదులోని చిరంజీవి స్వగృహానికి వెళ్లి అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు.

అర్హులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అర్హులైన పేదలందరిని గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మంగళ వారం తాసిల్దార్ వీరా భాయ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు కోట రామచంద్ర రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గూడూరు అంజిరెడ్డి మంచాల మధు. గంగి రెడ్డి, వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు

టీస్‌యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా పి.శేఖర్, అధ్యక్షులుగా కే.రామకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన మండల మహా సభలో టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కె. రామకృష్ణారెడ్డి, పధ్రాన కార్యదర్శిగా పి.శేఖర్ ఉపాధ్యక్షునిగా కేకోటేశ్వర్, బి.సుమీల, కోశాధికారిగా సిహెచ్ బిక్షం రెడ్డి, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా బి.ముత్యాలు జిల్లా కార్యదర్శి, పరిశీలకునిగా కే.మల్లేష్ జిల్లా కోశాధికారి హాజరయ్యారు.

సామూహిక కుష్టు నివారణ ప్రతిజ్ఞ

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు కుష్టు నివారణ దినోత్సవం సందర్భంగా సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. ఏఎన్ఎం అనిత, ఆశా జయశ్రీలు పాల్గొన్న వారందరిచే సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్ గుప్తా, మంచాల భద్రయ్య, ఊట్కూరి అశోక్ గౌడ్, జూకంటి ప్రవీణ్ కుమార్, జాల సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్రగోకల జస్వంత్, కాయితి బాల్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాసులు, గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, వెంకటేశం, సోమసాని రాజమల్లయ్య, అంకతి బాలయ్య, నమిల మహేందర్ గౌడ్, ఐరేని నవీన్ కుమార్ గొల్లపల్లి సాయి, పొన్న సంతోష్, ఎడ్ల బాలలక్ష్మి, బూత్కూరి నర్సిరెడ్డి, పుల్లంగారి పోచయ్య, గవ్వల సిద్దేశ్వర్, నంగునూరు రాజు, గంగిశెట్టి రాజు, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, పుల్లూరి శ్రీనివాసులు, పెద్ది సంతోష్ కుమార్, బెజుగం చంద్రశేఖర్, బుడమ సత్యనారాయణ, ఉప్పల రమేష్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు. కుష్టు నివారణ చర్యలు, వ్యాధిగ్రస్తుల పట్ల ప్రజలు చేపట్టాల్సిన వివరాలను తెలియజేశారు.

డాన్ బోస్కో కళాశాలలో యువత, బాలల సంబరాలు

నవతెలంగాణ-చండూరు

స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలో మంగళవారం డాన్ బోస్కో పండగ సందర్భంగా విద్యాసంస్థల భాగస్వామ్యం తో యువత, బాలల సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివిద రకాల స్పోర్ట్స్ ,గేమ్స్ తో పాటు ,ఫన్ గేమ్స్ నిర్వహించారు. ఈ గేమ్స్‌లో పాల్గొన్న విద్యార్థులకు గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాన్ బోస్కో పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు విద్యతో పాటుగా స్పోర్ట్స్, గేమ్స్ ఆడటం వల్ల మానసిక శారీరక ఆనందాన్ని కల్గిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేశ్,కళాశాల ఆధ్యాపకులు,మరియానికేతన్ , గీతా విద్యాలయం , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ , గాంధీజీ, సన్ షైన్, ప్రభుత్వ పాటశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

నమిల గ్రామ పాలకవర్గం అభినందన, వీడ్కోలు సభ

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలంలోని నమిల గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు అభినందన సభ మంగళవారం వట్టిపల్లి శ్రీనివాస గౌడ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. సర్పంచి మేకల మమత, వార్డు సభ్యులను అభినందిస్తూ పాల్గొన్న పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస గౌడ్, ఎంపీటీసీ మేక రాజిరెడ్డి, ఉపసర్పంచి కాడిగళ్ల స్వామి, దాచేపల్లి రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, కాయతి బాల్ రెడ్డి, నమిల హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ధర్మ గోవర్ధన్ రెడ్డి, పోశం గళ్ళ నవనీత, సోమవారం సరళ, బత్తిని కళ్యాణి, మంత్రి రాజు, గొట్టిపాముల పద్మ, సిల్వేరు శేఖర్, గవ్వల సిద్దేశ్వర్, మాయకోటి రాజు, యాకూబ్ పాష, బత్తిని సుధాకర్, బొమ్మగాని రేణుక, మార్కశివ, పులి రమేష్, పులి జహంగీర్, పులి సత్యనారాయణ, భాష్యం అశోక్, కారోబార్ యాకయ్య అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మ తదితరులున్నారు.

సర్పంచుల పదవీ కాలాన్ని పొడగించాలి

నవతెలంగాణ-గుండాల

రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ అయిదు సంవత్సరాల కాలంలో సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు సమయానికి రాక చాలా ఇబ్బందులు ఎదుర్కున్నామన్నారు. పలు అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అవి తీసుకోవడానికి మమ్మల్నే ఇంకో అయిదు సంవత్సరాలు కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్‌గా మహేష్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణానికి చెందిన దేవరకొండ మహేష్ ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయనైనదని ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల మేరకు అధిష్టానం ఆదేశాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనాయకులు రాహుల్గాంధీ, ఏఐసిసి ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజేష్ లిలోతియా, పిసిసి అధ్యక్షులు ఎ రేవంత్రెడ్డి, పిసిసి ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరి ప్రీతం, డిసిసి అధ్యక్షులు అండం సంజీవరెడ్డి, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలను, సూచనలను, పిలుపులను అందుకొని దళితులను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులను చేసి, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఫైర్‌మెన్ నరేందర్‌ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందిన ఫైర్ మాన్ కానిస్టేబుల్ యాదగిరిగుట్ట అగ్నిమాపక శాఖలో ఫైర్ మెయిన్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఉత్తమ సేవలకుగాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడంతో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెల్లా వెంకటేష్, కోట సుధాకర్, గోదాసు శ్రీను, కొమ్ము శేఖర్, నోముల ప్రవీణ్, పల్లపు రవి, మహేశ్వరం అశోక్, గంగపురం శంకర్, మోటే క్రంతి, లవణం సాయి, బర్ల స్వామి, మొహమ్మద్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని నాతాళ్లగూడెంకు చెందిన అంతటి ప్రశాంతి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మండలంలోని పహిల్వాన్ పురంకు చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగా రెడ్డి ఏర్పాటుచేసిన రూ.5 వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ సభ్యులు మంగళవారం అందజేశారు.

మహిళా సాధికారత తోనే దేశాభివృద్ధి

నవతెలంగాణ-మర్రిగూడ

మహిళా సాధికారత తోనే దేశాభివృద్ధి జరుగుతుందని,అది విద్యతోనే సాధ్యపడుతుందని సీడీపీఓ లావణ్య కుమారి అన్నారు.మంగళవారం మండలంలోని శివన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన భేటీ బచావో-బేటి పడావో కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడారు.అదేవిధంగా సమాజంలో జరుగుతున్న లింగ వివక్షతను,బాల్య వివాహాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత వహించాలని కోరారు.చిన్నపిల్లలకు పోషకాహారం చాలా ముఖ్యమని పోషకాహార లోపం వలన అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింగయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఉపాధ్యాయులు అనురాధ, అంగన్వాడి టీచర్లు, విజయశ్రీ,సువర్ణ, అనసూయ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీపీ సొంత నిధులతో మట్టి రోడ్డు పనులు

నవ తెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోర్రోని తండా నుంచి డి ఎం కుండా వరకు రోడ్డు మరమ్మతులు పనులు చేపట్టాలని గ్రామస్తులు కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎంపీపీ తన సొంత నిధులతో మట్టి రోడ్డు మరమ్మతులు పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోడ్డు మరమతుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఉన్నటువంటి అన్ని గ్రామాలలో ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా తన వంతు సహాయంగా కృషి చేస్తానన్నారు.

ఎంజీయూ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నార్కట్‌పల్లి : మహాత్మా గాంధీ యూనివర్సిటీలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు మహాత్మ గాంధీ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఎన్నికను మంగళవారం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా గుండ్లపల్లి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ఈ శ్రావ్య పూరి, ఎస్ రమేష్ నాయక్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ ఎం. ఇందిరా దేవి, డాక్టర్ మహమ్మద్ షరీఫ్, డాక్టర్ సిహెచ్. వేణుగోపాల్ రెడ్డి, ట్రెజరర్ గా బి. వీరస్వామి లను అసోసియేషన్ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది నూతనంగా ఏర్పడినటువంటి అసోసియేషన్ బాధ్యులు కలిసి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య సిహెచ్ గోపాల్ రెడ్డి ని సన్మానించారు. అనంతరం పార్ట్ టైం అధ్యాపకుల యొక్క సమస్యల గురించి వినతి పత్రం సమర్పించారు.

సర్పంచ్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు

మర్రిగూడ: నేటితో సర్పంచ్‌గా ఐదేండ్ల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు గాను మండలంలోని దామెర భీమనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం టీడీపీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న,జంపాల దయాకర్, కొండూరు శేఖర్,నారాయణరెడ్డి, బిక్షమయ్య,తదితరులు,పాల్గొన్నారు.